# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





సంపుటి : 1 సంచిక : 369 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 28-12-2025 పేజీలు : 12 వెల రూ.3/


# ప్రజల కోరిక మేరకు...

## జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు

- జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు సమీక్ష
- జిల్లాల పునర్విభజనపై ప్రజాభిప్రాయాలకు పెద్దపీట
- అభ్యంతరాలు, సూచనల స్వీకరణ తర్వాత స్వల్ప మార్పులు
- గూడూరును తిరిగి నెల్లూరు జిల్లాలో కలపాలని నిర్ణయం
- డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్ జారీకి సీఎం ఆదేశం
- పలు జిల్లాలు, డివిజన్ల సరిహద్దుల్లో కీలక మార్పులు చేర్పులు



ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజన ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని, కొన్ని స్వల్ప మార్పులతో ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఈ నెల 31వ తేదీన జిల్లాల పునర్విభజనపై తుది నోటిఫికేషన్ జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో

2





- ఉపాధి హామీ పథకం రద్దుతో కోట్లాది పేదలకు నష్టం
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మల్లికార్జున ఖర్గే

## ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు

న్యూఢిల్లీ, డిసెంబరు 27 : దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుతో కోట్లాది పేదలకు ఉపాధి కరువవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ఖర్గే పలు కీలక అంశాలపై మాట్లాడారు. నరేగా రద్దును మహాత్మాగాంధీకి అవమానంగా, 'రైట్ టు వర్క్'పై మోదీ సర్కార్ క్రూర దాడిగా ఖర్గే అభివర్ణించారు. 'పేదల కడుపుపై తన్నిన మోదీ ప్రభుత్వం... పేదల కంటే కార్పొరేట్ల లాభాలే ముఖ్యం' అని ఖర్గే విమర్శించారు. జఖం హయాంలో అమలైన హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. 2006లో ఆంధ్రప్రదేశ్‌లో

2 లో

## మారేడుమిల్లికి వెళ్లే పర్యాటకులకు పోలీసుల హెచ్చరిక

మందు పాతరలను గుర్తించిన భద్రతాబలగాలు

కొనసాగుతున్న మందు పాతరలను వెలికి తీసే కార్యక్రమం



వివరాలు 2 లో..

నేరాల నియంత్రణలో

## మెరుగైన ఫలితాలు

- ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో ముందున్నాం - హైదరాబాద్‌కు నేరస్థులు రవాలంటే భయపడాలి
- గతేడాది కాలంలో నగరంలో తగ్గిన నేరాల సంఖ్య - న్యూ ఇయర్ వేడుకల్లో అప్రమత్తంగా ఉండాల్సిందే
- వార్షిక నివేదిక విడుదల సందర్భంగా కమిషనర్



హైదరాబాద్, డిసెంబరు 27 : నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించామని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ అన్నారు. ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో ముందున్నట్లు తెలిపారు. తెలంగాణలో అడుగుపెట్టేందుకు ఇతర రాష్ట్రాల నేరగాళ్లు భయపడుతున్నారని చెప్పారు. 2025 వార్షిక నేర నివేదికను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నాం. ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో నేరాలు 15 శాతం తగ్గాయి. సైబర్ నేరాలు 8 శాతం, మహిళలపై నేరాలు 6 శాతం తగ్గాయి. పోక్సో కేసులు కూడా బాగా తగ్గాయి. గతేడాది అత్యాచార కేసులు 484 నమోదైతే ఈ ఏడాది 405 నమోదయ్యాయి. కిడ్నాప్ కేసులు గతేడాది 324 నమోదైతే ఈ ఏడాది 166 ÷ల్ అయ్యాయి. ప్రాపర్టీ వివాద కేసులు 64 శాతం మేర తగ్గాయి.

2 లో



ఏడాదిలోనే ఏపీకి రూ.9500 కోట్ల

## రైల్వే ప్రాజెక్టులు

- రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న హిందూపురంలో వందే భారత్ స్టాపింగ్ ప్రారంభోత్సవం
- మోదీ.. బాబు నాయకత్వంలో అభివృద్ధి పరుగులు

వివరాలు 2 లో..

## డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?

- అకున్ సబర్వాల్‌ను తిరిగి నియమించండి
- మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌ను విచారించండి
- రాష్ట్రం తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం

హైదరాబాద్, డిసెంబరు27 : రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ కేసులను తీవ్రంగా పరిగణించడంలేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పండుగలు, నూతన సంవత్సర వేడుకల సమయంలోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితమవుతున్నారని ఆక్షేపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన 'డ్రగ్స్ కేసు' విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఈమేరకు డ్రగ్స్

2



## పంచాయితీ ఎన్నికల్లో పోరాటం అద్భుతం

- 3,400 తండాలను పంచాయితీలు చేసిన కెసిఆర్
- గిరిజనుల రిజర్వేషన్‌లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంపు
- కెసిఆర్ హయాంలోనే అభివృద్ధికి చిరునామా
- రేవంత్ రెడ్డి గాలికి సిఎం అయ్యాడు
- మహబూబాబాద్ సభలో కెటిఆర్ విసుర్లు



మహబూబాబాద్, డిసెంబరు 27 : పంచాయతీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్‌లా కొట్లాడింద్రని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. పెద్ద నేతలమని చెప్పుకునే కడియం శ్రీహరి లాంటివాళ్లు పార్టీ మారినా.. కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం శ్రమించారని అన్నారు. మహబూబాబాద్‌లో జరిగిన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో మహబూబాబాద్‌లో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. 'బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణకు, మహబూబాబాద్‌కు ఎంత మేలు జరిగిందో ఒక్కసారి ఆలోచించండి. ఒకటిగాదు, రెండుగాదు ఏకంగా 3,400 తండాలను గ్రామపంచాయితీలు చేసిన నాయకుడు ఎవరు..? కేసీఆర్. గిరిజనుల రిజర్వేషన్‌లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచింది ఎవరు..? కేసీఆర్. తండాలను గ్రామపంచాయితీలు చేయడం మాత్రమే గాదు, ఇయ్యాల ప్రతి తండాలో ఒక నీళ్ల ట్యాంకర్ ఉన్నది, ఒక ట్రాక్టర్ ఉన్నది, ఒక డంపింగ్ యార్డు ఉన్నది, ఒక వైకుంఠదామం ఉన్నది, ఒక నర్సరీ ఉన్నది, ప్రతి ఇంటి ముంగిట ఒక నల్లా ఉన్నది. ఇవన్నీ చేసింది ఎవరు..? కేసీఆర్' అని కేటీఆర్ చెప్పారు. 'ఒకప్పుడు ఏ పల్లెకుపోయినా నీళ్ల కోసం తిప్పలు ఉండె. తాగునీళ్ల కోసం మహిళలు కిలోమీటర్ల దూరం పోవాల్సి వస్తుండే. మాకు నీళ్లు కావాలె అని నేతలకు బిందెలు అడ్డం బెట్టి గడబిడ జేస్తుంటే. ఇయ్యాళ్ల ఆ పరిస్థితి ఉందా తెలంగాణలో. లేదు. దేశంలోనే బ్రహ్మాండమైన గ్రామ పంచాయతీలు ఎక్కడ ఉన్నయంటే తెలంగాణలోనే. మరి వాటిని తయారు చేసింది ఎవరంటే కేసీఆరే. బీఆర్ఎస్ హయాంలో దయన్న

2



## తెలుగు రాష్ట్రాల్లో చలి పంజా

రోజురోజుకూ పడిపోతున్న ఉష్ణోగ్రతలు

వణికిపోతున్న ప్రజలు

అప్రమత్తంగా ఉండాలని నిపుణుల హెచ్చరిక

## రైతుల్ని సంఘటితం చేద్దాం

- ఉపాధి హామీ చట్టంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన
- మార్పులకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం
- ఇండియా కూటమి పార్టీలతో కలిసి ముందుకెళ్దాం
- జీ రామ్‌జీ చట్టంతో రైతులు, కూలీలకు తీవ్ర నష్టం

సీడబ్ల్యూసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- పంచాయతీ వ్యవస్థను బలహీనపరిచే కుట్ర: రాహుల్
- 5 నుంచి కాంగ్రెస్ 'నరేగా బచావో' ఉద్యమం



2

## పంచాయితీ ఎన్నికల్లో పోరాటం అద్భుతం

మొదటిపేజీ తరువాయి

(ఎర్రబెల్లి దయాకర్) పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా, నేను మున్సిపల్ శాఖ మంత్రిగా పని చేసినం. మా ఇద్దరి మధ్య పోటీ ఉంటుండె. దయన్న ఎప్పుడూ 'హే.. మీ శాఖ కంటే మా శాఖకే ఎక్కువ జాతీయ అవార్డులు వచ్చినయ్' అంటుండే. అది వాస్తవమే. దేశ జానాభాలో కేవలం 3 శాతం మాత్రమే ఉన్న తెలంగాణకు జాతీయ అవార్డులు ఎక్కువగా వస్తుండె' అని ఆయన గుర్తుచేశారు. 'దేశంలో ఎక్కడా లేని విధంగా పల్లెలను తీర్చిదిద్దుకున్నం. నాడు నాయకులు ఇంత అభివృద్ధి చేయడానికి బలం ఇచ్చింది పార్టీ కార్యకర్తలే. పెద్దోళ్లమని చెప్పుకునే నాయకులు పార్టీలు మారినా, కార్యకర్తలు పార్టీలు మారలే.

## ఏడాదిలోనే ఏపీకి రూ.9500 కోట్ల రైల్వే ప్రాజెక్టులు

**హిందూపురం, డిసెంబరు 27**

ప్రధా ని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో అభివృద్ధి పరుగులు పెడుతోందని రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్న అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం, సోమందేపల్లిలో ఆయన శనివారం పర్యటించారు. సోమందేపల్లి మండలం చాకర్లపల్లి వద్ద రూ.4 కోట్లతో అభివృద్ధి చేసిన రైల్వే స్టేషన్‌ను ప్రారంభించారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం హిందూపురం చేరుకుని, ఎంపీ బీకే పార్థసారథితో కలిసి యశ్వంత్‌పురం నుంచి హైదరాబాద్‌కు వెళ్లే వందేభారత్ రైలు స్టాపింగ్‌ను మంత్రి సోమన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, '2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏపీలో రూ.9,470 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం అనుమతిచ్చింది. రాష్ట్రంలో ఎనిమిది వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. తాలూకా స్థాయిలో వందేభారత్ రైలును ఆపడం హిందూపురంలోనే మొదటిసారి. ఇది హిందూపురం ప్రజలకు మోదీ ఇచ్చిన గిఫ్ట్' అని అన్నారు. ఇక, రాష్ట్ర వ్యాప్తంగా 1560 కి.మీ. కొత్త రైల్వే మార్గాల నిర్మాణం జరుగుతోందని మంత్రి తెలిపారు. 717 ఆర్ఓబీలు, ఆర్‌యూబీల నిర్మాణం పూర్తయిందన్నారు. అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధి పథకం కింద రాష్ట్రంలో 73 రైల్వేస్టేషన్‌లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఇందులో తిరుపతి, నెల్లూరు, విశాఖపట్నం, హిందూపురం, ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఏపీ రాజధాని అమరావతికి రైల్వేశాఖ మరిన్ని నిధులు కేటాయించిందని మంత్రి తెలిపారు.

## ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు

మొదటిపేజీ తరువాయి

ప్రారంభమైన ఈ పథకం గ్రామీణ భారత ముఖచిత్రాన్ని మార్చిందని, దళితులు, ఆదివాసీలు, మహిళలకు భరోసా ఇచ్చిందని, పేదరికం నుంచి బయటపడ్డ తరాన్ని సృష్టించిందని ఖర్గే చెప్పుకొచ్చారు. ఎలాంటి అధ్యయనం లేకుండా రద్దు చేశారని మండిపడ్డారు. మూడు నల్ల వ్యవసాయ చట్టాల తరహాలోనేనని, రైతు ఉద్యమంలా దేశవ్యాప్త పోరాటం అవసరమని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. ఓఉఔఖీఇఉ ంపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సభ్యులకు ఖర్గే సూచించారు. కాంగ్రెస్ 'సంస్థా సృజన అభియాన్'ను కొనసాగిస్తామని ఖర్గే తెలిపారు. 500 జిల్లాల్లో జిల్లా అధ్యక్షుల నియామకం పూర్తయిందని, బూత్ స్థాయి వరకూ పార్టీని బలోపేతం చేస్తున్నామని ఖర్గే చెప్పారు. 2026 ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధమని ఆయన ప్రకటించారు.

## రైతుల్ని సంఘటితం చేద్దాం

**న్యూఢిల్లీ, డిసెంబరు 27**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీ నరేగా)లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులపై రైతులను సంఘటితం చేద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన జీ రామ్ జీ చట్టంతో జరిగే నష్టం గురించి పల్లెపల్లెకూ తిరిగి అన్నదాతలకు అవగాహన కల్పిద్దామని సూచించారు. నరేగాకు మద్దతుగా గ్రామస్థాయిలో పెద్దఎత్తున ఉద్యమ కార్యాచరణ చేపడదామని చెప్పారు. న్యూఢిల్లీలోని ఇందిరా భవన్‌లో శనివారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలు, మధ్య తరగతి జీవితాన్ని చిన్నాభిన్నం చేసేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. "నరేగా స్థానంలో కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన జీ రామ్ జీ చట్టంతో దేశంలోని రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇది దేశంలోని వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, కూలీలకు తీవ్ర నష్టం కలిగిస్తుంది. కోట్లాదిమంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు, ఇతర పేదలకు భరోసాగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడంతో గ్రామీణ పేదలు పని కోల్పోయే ప్రమాదముంది. నరేగాకు మద్దతుగా.. కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టానికి వ్యతిరేకంగా రైతులను సంఘటితం చేయాల్సిన అవసరం ఉంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. దేశంలోని 9 రాష్ట్రాల్లో ఇండియా కూటమిలోని విపక్ష పార్టీలు అధికారంలో ఉన్నాయని, వారందరినీ కలుపుకొని వెళుతూ నరేగాకు మద్దతుగా పెద్దఎత్తున ఉద్యమించాలని సూచించారు.

### కాంగ్రెస్ సంప్రదాయ ఓటర్లపై కుట్ర

కాంగ్రెస్ సంప్రదాయ ఓటర్లను లక్ష్యంగా చేసుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొత్త కార్యక్రమాలు చేస్తోందని, పాత చట్టాలకు పాతరేస్తూ, కొత్త చట్టాలను రూపొందిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పక్షాన నిలుస్తున్న దళితులు, గిరిజనులు, మైనార్టీలను టార్గెట్ చేస్తోందని, ఆయా వర్గాలు ఎన్నికల్లో పాల్గొనకుండా కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. "సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్) పేరుతో గిరిజనులు, దళితులు, మైనార్టీలను టార్గెట్‌గా చేసుకుని వారి ఓట్లను తొలగిస్తోంది. తమకు వ్యతిరేకంగా ఉండే వర్గాలను టార్గెట్‌గా చేసుకుని వారి ఓట్లను తొలగిస్తోంది. తద్వారా ఎన్నికల్లో లబ్ధి పొందుతోంది" అని మండిపడ్డారు. ఓట్ చోరీపై జాతీయస్థాయిలో కాంగ్రెస్ చేసిన ఉద్యమానికి అనూహ్య మద్దతు లభించిందని గుర్తు చేశారు. ఈ ఉద్యమంతో దళితులు, గిరిజనులు, మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి మరింత దగ్గరయ్యారని అన్నారు. సర్‌తో దళితులు, గిరిజనులు, మైనార్టీల్లో మద్దతు మరింత పెరిగినట్టే.. నరేగా ఉద్యమంతో రైతులు పూర్తిగా కాంగ్రెస్ పక్షాన చేరతారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదనలను కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతోపాటు మిగిలిన సభ్యులు ఆసక్తిగా విన్నారు.

### సోనియా, రాహుల్‌తో రేవంత్ మాటామంతీ

కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొంతసేపు ముచ్చటించారు. సీడబ్ల్యూసీ సమావేశం కోసం శుక్రవారం రాత్రికే ముఖ్యమంత్రి ఢిల్లీకి చేరుకున్నారు. తుగ్లక్ రోడ్డులోని ముఖ్యమంత్రి అధికారిక నివాసం నుంచి నేరుగా బయలుదేరి శనివారం ఉదయం 10.30 గంటలకు ఇందిరా భవన్‌కు చేరుకున్నారు. అప్పటికే అక్కడి ప్రవేశ ద్వారం వద్ద సోనియా గాంధీ కోసం రాహుల్ నిరీక్షిస్తున్నారు. రేవంత్ రెడ్డి అక్కడికి వెళ్లగానే రాహుల్ గాంధీ ఆప్యాయంగా పలకరించారు. దాదాపు 10 నిమిషాలకు పైగా వారిరువురూ ముచ్చటించారు. అంతలోనే అక్కడికి సోనియా రావడంతో ఇద్దరూ ఎదురెళ్లి ఆమెకు స్వాగతం పలికారు. ఆ తర్వాత మరో 5 నిమిషాలపాటు సోనియా, రాహుల్‌తో రేవంత్ రెడ్డి ముచ్చటించారు. తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులు, ఖాళీగా ఉన్న రెండు మంత్రివర్గ స్థానాలపై రాహుల్‌తో రేవంత్ రెడ్డి మాట్లాడినట్లు సమాచారం.

## డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?

మొదటిపేజీ తరువాయి

కేసులపై బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పండుగల అప్పుడే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా? అని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో నాటి డ్రగ్స్ కేసు విచారణ ఏమైంది..? అని నిలదీశారు. అనేకమంది సెలబ్రిటీల పేర్లు బయటకు వచ్చాయి కదా..? ఏం చేశారని ప్రశ్నించారు. తమతోపాటు కేసీఆర్ కుటుంబ సభ్యులు కూడా డ్రగ్స్ తీసుకున్నారని.. గతంలో నిందితులు వాంగ్మూలం ఇచ్చారు కదా అని గుర్తుచేశారు. శనివారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు బండి సంజయ్. నిందితుల వాంగ్మూలం ఆడియో, వీడియో రికార్డు చేశారని తెలిపారు. తమ కుటుంబ సభ్యుల భవిష్యత్ నాశనమవుతుందనే భయంతోనే.. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఈ కేసు నీరుగార్చారని ఆరోపించారు. అకున్ సబర్వాల్‌ను డ్రగ్స్ కేసు నుంచి ఎందుకు తప్పించారని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, వీడియో స్టేట్‌మెంట్స్‌ను నాటి సీఎస్ సోమేశ్‌కుమార్ స్వాధీనం చేసుకున్నారని ప్రస్తావించారు. గతంలో సేకరించిన ఆధారాలు ఏమయ్యాయని నిలదీశారు. ఈ విషయంలో సోమేశ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని అన్నారు. డ్రగ్స్ కేసులో ఈగల్ టీమ్ లీగల్‌గా విధులు నిర్వహిస్తోందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈగల్ టీమ్‌లో కొంతమంది డ్రగ్ పెడ్లర్లతో రాజీపడుతున్నారని ఆరోపణలు చేశారు. అకున్ సబర్వాల్‌కి తిరిగి డ్రగ్స్ కేసు బాధ్యతలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. నాటి డ్రగ్స్ కేసులో అనేక మంది బడా వ్యక్తులు, సినీ ప్రముఖులు ఉన్నారు. పట్టుబడిన వాళ్లను అకున్ సబర్వాల్ టీం నాడు విచారణ చేస్తే.. ఆ వాంగ్మూలంతో కూడిన ఆడియో, వీడియో రికార్డులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. అదే సమయంలో ఆ కేసుపై అకున్ సబర్వాల్ టీం రూపొందించిన నివేదిక, రికార్డు చేసిన ఆడియో, వీడియో, స్టేట్ మెంట్లన్నింటినీ నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు. ఆ తరువాత డ్రగ్స్ కేసును పూర్తిగా నీరుగార్చారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, ఆడియో, వీడియో రికార్డులు, స్టేట్ మెంట్లను సోమేశ్ కుమార్ తదుపరి విచారణ టీమ్‌కు అప్పగించలేదు.. వాటిని కోర్టుకు స్వాధీనం చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా డ్రగ్స్ నిర్మూలనపై చిత్తశుద్ధి ఉంటే సీఎం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఈగల్ టీమ్ వెంటనే రంగంలోకి దిగి సోమేశ్ కుమార్‌ను విచారించాలని అన్నారు. ఈగల్ టీమ్‌లో సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, ఒకరిద్దరు మాత్రం డ్రగ్స్ పెడ్లర్లతో రాజీపడుతున్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న డ్రగ్స్ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలంటే.. అకున్ సబర్వాల్ వంటి సమర్థులైన అధికారులకు తిరిగి 'డ్రగ్స్ కేసు' విచారణ బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు.

## మారేడుమిల్లికి వెళ్లే పర్యాటకులకు పోలీసుల హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి

అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి ప్రాంతంలోని అటవీ ప్రాంతాలకు పర్యాటకుల తాకిడి పెరుగుతోంది. ఈ క్రమంలో, అక్కడకు వెళ్లే పర్యాటకులకు పోలీసులు హెచ్చరిక జారీ చేశారు. గత నెలలో మారేడుమిల్లి ప్రాంతంలో ఎన్ కౌంటర్లు జరిగిన సంగతి తెలిసిందే. అనంతరం జరిగిన కూంబింగ్ లో మారేడుమిల్లిలోని లోతట్టు ప్రాంతాల్లో కొన్ని ప్రెజర్ మైన్లు, ల్యాండ్ మైన్లు అమర్చినట్టు గుర్తించారు. భద్రతాదళాలను హతమార్చేందుకు మావోలు వీటిని అమర్చారు. ప్రస్తుతం కూంబింగ్ నిర్వహిస్తున్న బలగాలు... వీటిని వెలికితీసే పనిలో ఉన్నాయి. ఇప్పటికే కొన్ని మైన్లను వెలికి తీశాయి. మరోవైపు, మారేడుమిల్లి లోతట్టు ప్రాంతాలను జల్లెడపట్టి మిగిలిన మందు పాతరలను కూడా వెలికి తీసే చర్యలను కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, మందు పాతరలను వెలికి తీసేంతవరకు పర్యాటకులు, ప్రజలు లోతట్టు ప్రాంతాలకు వెళ్లొద్దని పోలీసులు హెచ్చరించారు.

## దళితుల భూమిని దౌర్జన్యంగా లాక్కుంటారా

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టర్లకు అడ్వాన్స్‌డ్ కల్చర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకువచ్చారని ఆక్షేపించారు. దుందిబీ నదిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పోటా పోటీగా ఇసుక దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిది డైవర్షన్, కరప్షన్ పాలన అని విమర్శలు చేశారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లాలోజాగృతి జనం బాటలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. అభివృద్ధి అవకాశాలు అందరికీ సమానంగా రావాలని సూచించారు. సామాజిక తెలంగాణ సాధనకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని పరుగులు పెట్టించినట్లుగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. నల్ల మట్టి తీసేందుకు రైతుల వద్ద తీసుకున్న 900 ఎకరాల భూమిని వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో డిండి ప్రాజెక్టికి నీటిని తరలించలేదని.. ప్రభుత్వం మారిన కూడా ఇంకా సర్వేలే జరుగుతున్నాయని కవిత విమర్శించారు.

## నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు

మొదటిపేజీ తరువాయి

నేరాల్లో శిక్షలు పడిన కేసుల సంఖ్య కూడా బాగా పెరిగింది. రోడ్డు ప్రమాదాల సంఖ్య 3,058 నుంచి 2,678కి తగ్గిందని వివరించారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సమర్థంగా పనిచేస్తోంది. నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించాం. డ్రగ్స్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. మాదకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని టీమ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది జోనల్ వారీగా నార్కోటిక్ టీమ్‌లు ఏర్పాటు చేస్తాం. న్యూ ఇయర్ వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి. బహిరంగ వేడుకలు నిర్వహించాలని సూచిస్తున్నాం. మద్యం తాగిన వారు బయటకు రావొద్దని హెచ్చరిస్తున్నాం. కుటుంబ సభ్యులతో ఇళ్లలోనే వేడుకలు చేసుకుంటే మంచిది. రాష్ అండ్ డేంజరస్ డ్రైవింగ్ కట్టడికి మరిన్ని చర్యలు చేపడతాం అని సజ్జనార్ తెలిపారు. చట్టాన్ని ఎవరూ చేతిలోకి తీసుకోకూడదని.. చట్టాన్ని ఎవరు ఉపేక్షించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరించారు. హైదరాబాద్ పోలీసులు చాలా గట్టిగా యాక్షన్ తీసుకుంటారున్నారు. పెట్రోలింగ్ మెరుగుగా చేయడం, నిఘా పెంచడంతో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే గ్యాంగులు కూడా తెలంగాణలోకి రావాలంటే భయపడుతున్నారు.. నగరంలో ఎక్కడ దొంగతనం చేసిన పట్టు పడతామన్న భయం ఇతర రాష్ట్రాల్లో దొంగల్లో ఉంది.. అందుకే చాలామంది నేరస్తులు నగరానికి రావాలంటే భయపడుతున్నారు.. ఈ క్రమంలో కమిషనర్ సజ్జనార్ వార్షిక నివేదికను విడుదల చేశారు. హైదరాబాదులో నేరాల సంఖ్య 15శాతం తగ్గినట్లు వెల్లడించారు. మహిళల పై నేరాలు, ఫోక్సో కేసుల సంఖ్య పెరిగాయని తెలిపారు. ఈ ఏడాది 30,690 ఎఫ్ఐఆర్ లు నమోదు కాగా గతేడాది 35944 ఎఫ్ఐఆర్ లు నమోదు అయ్యాయని వెల్లడించారు. ఈ ఏడాది176 హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. 166 కిడ్నాప్ కేసులు 4536 చీటింగ్ కేసులు నమోదయ్యాయన్నారు. ఈ ఏడాది మహిళల పైజరిగిన నేరాలు ఆరుశాతం పెరిగాయి. అందులో 405 అత్యాచారం కేసులు, 119 కిడ్నాప్ కేసులు నమోదయ్యాయి. సైబర్ క్రైమ్ పై అవేర్‌నెస్ తీసుకురావడంతో చాలా వరకు కేసుల సంఖ్య తగ్గాయని సీపీ తెలిపారు. సోషల్ మీడియాలో అన్ని నేరాలపై అవేర్‌నెస్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాము.. సైబర్ క్రైమ్ టీమ్ లు మెరుగ్గా పనిచేశారు.. ఈ ఏడాది 566 మంది సైబర్ నేరస్తులని అరెస్టు చేశామన్నారు. ప్రతి మంగళవారం, శనివారం ప్రజల్లోకి వెళ్లి అవేర్‌నెస్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాము. హైదరాబాద్ వాసుల నుండి మంచి స్పందన ఉంది. అత్యాశకు హద్దు ఉండదు అందులో భాగంగానే కొంతమంది సైబర్ నేరస్తుల బారిన పడుతున్నారు.. డబ్బులు ఊరికే రావు అనేది ప్రజలందరూ గుర్తుంచు కోవాలి.. ఎవరు కూడా సైబర్ నేరస్తుల బారిన పడి బలి కావద్దు అని సూచించారు. 120 అకౌంట్లను సీజ్ చేసామన్నారు. డ్రగ్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం గోల్ పెట్టుకుంది. ఆ గోల్‌కు తగ్గట్టుగా హైదరాబాద్ పోలీసులు నార్కోటిక్స్ టాప్ ప్రయారిటీగా పెట్టుకొని పని చేస్తున్నాము.. అందుకోసమే చిన్న విందును ఏర్పాటు చేసి ఓడిసిపి ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నాము. ఈ ఏడాది 368 డ్రగ్స్ కేసులు నమోదు అయ్యాయి. ఆరున్నర కోట్ల రూపాయల డ్రగ్స్ ని సీజ్ చేశామన్నారు. రాబోయే రోజుల్లో టీంల సంఖ్యను పెంచుతామని తెలిపారు. డ్రగ్స్ సప్లై చేసే నెట్‌వర్క్ నిషేధించేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాము. డ్రగ్స్ కు పూర్తిగా అడ్డుకట్ట వేసేందుకు ఉక్కు పాదం మోపపోతున్నాము.. పట్టుకున్న వారికి తగిన శిక్ష పడేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నాను. రాబోయే రోజుల్లో ఎన్‌డీపీఎస్ వింగ్ ఏర్పాటు చేసి డీసీపీ స్థాయి అధికారిని పెట్టబోతున్నాము ఈ ఏడాది 4463 మందికి శిక్షపడేలాగా చేశామన్నారు. ట్రాఫిక్ మేనేజ్మెంట్ నగరవాసులకు పెద్ద సమస్యగా మారింది. ఈ ఏడాది రోడ్డు యాక్సిడెంట్ చాలావరకు తగ్గాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ పై చాలాకాలంగా అవేర్‌నెస్ చేస్తూ వస్తున్నాము. 49732 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి.. న్యూ ఇయర్ సందర్భంగా 126 ప్రత్యేక టీం లు పనిచేయబోతున్నాయని సజ్జనార్ వెల్లడించారు. న్యూ ఇయర్ రోజు తాగి వాహనాలు నడపొద్దని కోరుతున్నాము. హైదరాబాద్ వాసులు పోలీసులకు అన్ని విధాలుగా సహకరిస్తున్నారు, డ్రంక్‌అండ్‌డ్రైవ్ చేయకుండా సహకరించాలని సీపీ కోరారు. డేంజరస్ డ్రైవింగ్ పై 5518 మంది పై కేసు నమోదు చేసి చార్జిషీట్లు దాఖలు చేశాము.. రాబోయే రోజుల్లో మెరుగైన పోలీసింగ్ చేయడానికి కసరత్తు చేస్తున్నాము.. ఈ ఏడాది మాదిరిగానే 2026ఏడాదిలోహైదరాబాద్ వాసులందరూకూడాపూర్తిస్థాయిలోసహకరించాలని కోరుతున్నాము. రోడ్డు ఎ హెడ్ అని వచ్చే ఏడాదికి ప్రత్యేక కార్యాచరణ పెట్టుకున్నాము.. సైబర్ క్రైమ్ ద్వారా ఈ ఏడాది 251.14 కోట్లు కొల్లగొట్టారు.. 30 కోట్లు రికవరీ చేశాం.. హైదరాబాద్ లో ఆహార పదార్థాల కల్తీ ఎక్కువగా మారింది.. ఎక్కడ అసలైందో ఏది నకలీయో తెలియని పరిస్థితి చోటు చేసుకుంది ఇందుకోసం ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేశాము.. తెలంగాణ పోలీస్‌నెంబర్‌వన్ పోలీసు, దేశంలోనే నెంబర్ వన్ పోలీస్ గా మంచి పేరుగాంచింది. ఆర్థిక సంబంధాలే మానవ సంబంధాలు కావు భార్యాభర్తలు ఇష్టముంటే ఒకరికొకరు కలిసి ఉండాలి లేదా విడిపోవాలిఅంతేగాని ఒకరినొకరు చంపుకోవడం కరెక్ట్ కాదని సీపీ సజ్జనార్ తెలిపారు.

## ప్రజల కోరిక మేరకు...

## జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత నెల 27న రాష్ట్ర ప్రభుత్వం మూడు కొత్త జిల్లాలు, ఐదు కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుతో పాటు పలు మార్పులతో ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దీనిపై నెల రోజుల పాటు ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించగా, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు, సూచనలు అందాయి. ఈ నేపథ్యంలో వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన ప్రభుత్వం, ప్రజాభీష్టానికి అనుగుణంగా కొన్ని ముఖ్యమైన మార్పులకు ఆమోదం తెలిపింది.

### నెల్లూరు జిల్లాలోనే గూడూరు.. కీలక నిర్ణయాలు ఇవే..

ప్రజల నుంచి వచ్చిన తీవ్రమైన డిమాండ్‌ను గౌరవిస్తూ, గూడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలను తిరిగి నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇది ప్రభుత్వానికి ప్రజాభిప్రాయంపై ఉన్న గౌరవాన్ని సూచిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా, అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి రెవెన్యూ డివిజన్ స్థానంలో అడ్డరోడ్డు జంక్షన్‌ను కొత్త రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మునగపాక మండలాన్ని అనకాపల్లి డివిజన్‌లో, అచ్యుతాపురం మండలాన్ని కొత్తగా ఏర్పడనున్న అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్‌లో చేర్చనున్నారు. మార్కాపురం జిల్లా పరిధిలోకి దొనకొండ, కురిచేడు మండలాలను తీసుకురావాలని సమావేశంలో నిర్ణయించారు.

రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు కానున్న పోలవరం జిల్లా విషయంలో మాత్రం ఎలాంటి మార్పులు చేయకుండా, ప్రాథమిక నోటిఫికేషన్ ప్రకారమే యధావిధిగా కొనసాగించాలని సీఎం సూచించారు. విస్తీర్ణంలో చాలా పెద్దదిగా ఉన్న ఆదోని పట్టణాన్ని రెండు మండలాలుగా విభజించాలనే ప్రతిపాదనపై కూడా సమావేశంలో ఏకాభిప్రాయం వ్యక్తమైంది. మరోవైపు, రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో, రాయచోటిని మదనపల్లి జిల్లాలో, రాజంపేట, సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలో కలపడంపై చర్చ జరిగినప్పటికీ, దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## ప్రాథమిక నోటిఫికేషన్ మేరకు ఈ ప్రాంతాలు యథావిధిగానే...

- శ్రీకాకుళం జిల్లాలోని నందిగం మండలాన్ని పలాస డివిజన్ నుంచి టెక్కలి డివిజన్‌కు మార్చడం
- అనకాపల్లి జిల్లాలోని చీడికాడ మండలాన్ని నర్సీపట్నం డివిజన్ నుంచి అనకాపల్లి డివిజన్‌కు మార్చడం.
- కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దాపురం డివిజన్‌కు మార్చడం
- అద్దంకి రెవెన్యూ డివిజన్‌లోని అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, జె. పంగులూరు, కొరిసపాడును ప్రకాశం జిల్లాలోకి మార్పు చేయడం
- కనిగిరి రెవెన్యూ డివిజన్‌లోని మర్రిపూడి, పొన్నలూరు మండలాల్ని కందుకూరు రెవెన్యూ డివిజన్‌లోకి మార్పు... ప్రకాశం జిల్లాలో విలీనం
- కందుకూరు డివిజన్‌లోని 5 మండలాలను ప్రకాశం జిల్లాకు మార్చడంతో పాటు... కందుకూరు డివిజన్‌లోని మిగిలిన రెండు మండలాలు అయిన వరికుంటపాడు, కొండాపురం మండలాలను కావలి డివిజన్‌లోకి మార్పు...
- పలమనేరు డివిజన్‌లోని బంగారుపాలెం మండలాన్ని చిత్తూరు డివిజన్‌కు మార్పు
- చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని చౌడేపల్లి, పుంగనూరును మదనపల్లి రెవెన్యూ డివిజన్‌కు మార్చడం
- చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని సదుం, సోమలను మదనపల్లి జిల్లాలోని పీలేరు రెవెన్యూ డివిజన్‌కు మార్పు
- శ్రీ సత్యసాయి జిల్లాలో కొత్తగా మడకశిర రెవెన్యూ డివిజన్ ఏర్పాటు
- కదిరి రెవెన్యూ డివిజన్‌లోని ఆమదగురు మండలాన్ని పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లో విలీనం
- పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లోని గోరంట్ల మండలాన్ని పెనుకొండ రెవెన్యూ డివిజన్‌లో చేర్చాలని సమావేశంలో నిర్ణయించారు.

ఈ మార్పుచేర్పుల తర్వాత ఈ డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేయనుంది. సమీక్షా సమావేశంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, అనిత, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతలో తల్లిదండ్రుల పాత్ర కీలకం





**– ప్రతి విద్యార్థి 85 శాతం పైగా మార్కులు సాధించాలి**
**– జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :** పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతలో తల్లి దండ్రుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు..పదవ తరగతి లో ఉత్తీర్ణతా శాతం పెంచడం లో భాగంగా ఇందిరాగాంధీ స్మారక నగర పాలక ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ మెంటార్ గా ఎంపిక చేసుకు న్నారు..ఈ నేపథ్యంలో శనివారం కర్నూలు నగరం ఏ క్యాంప్ లోని ఇం దిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యా ర్థులతో, వారి తల్లిదండ్రులతో మాట్లాడి మార్గ నిర్దేశనం చేశారు..పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో తల్లిదండ్రులు తీ సుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన క ల్పించారు. పదవ తరగతి పరీక్షలు వి ద్యార్థుల భవిష్యత్తును నిర్ధారించే కీలక దశ అని, ఈ సమయంలో తల్లి దండ్రుల ప్రోత్సాహం, పర్యవేక్షణ అత్య ంత అవసరమని కలెక్టర్ తెలిపా రు...విద్యార్థులపై అనవసర ఒత్తిడి పెట్టకుండా, ఇంట్లో చదువుకు అనుకూ లమైన వాతావరణాన్ని కల్పించాలని కలెక్టర్ తల్లిదండ్రులకు సూచించారు.. పదవ తరగతి సిలబస్ మొత్తం పూర్తి అయిందని, ఈ మూడు నెలలు పిల్లలు బాగా చదువుకునేలా చూడాలని కల క్టర్ తల్లి తండ్రులకు సూచించారు. ..వి ద్యార్థులు పాఠశాలకు తప్పని సరిగా హాజరై, ఉపాధ్యాయులు సూచి ంచిన విధంగా చదువుకునే విధంగా తల్లిదం డ్రులు సహకరించాలని సూచి ంచారు. పిల్లలు వినోదం కొరకు మొబై ల్ ఫోన్ల వినియోగించకుండా చూడా లని, అదే విధంగా పిల్లల ఆరోగ్యంగా ఉండేలా మంచి ఆహారం అందిం చేలా శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదే విధంగా పరీక్షల సమయంలో విద్యా ర్థులకు ఆత్మవిశ్వాసం కలిగించి, మాన సిక ధైర్యం అందించడం తల్లిదండ్రుల బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు.. .100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ప్రతి రోజు విద్యార్థులకు సాయంత్రం సమయంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.. పాఠశాలకు అప్పుడప్పుడు వచ్చి పిల్లలు ఏ విధంగా చదువుతున్నారు, ఏ విధ ంగా భోజనం ఉంటుంది అనే విష యాలను పరిశీలించుకోవాలని కలెక్టర్ తల్లితండ్రులకు సూచించారు.

**ప్రతి విద్యార్థి 85 శాతం పైగా మార్కులు సాధించాలి :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఈ పాఠశాల నుండి ప్రతి ఒక్క విద్యార్థికి 85 శాతం పైగా మార్కులు రావడంతో పాటు 100 శాతం ఉత్తీర్ణత సాధిం చాలని కలెక్టర్ సూచించారు..ప్రతి రోజు నిర్వహించే యూనిట్ టెస్ట్ లో ఖచ్చితంగా 20 మార్కులకు 15 మార్కులు పైగా రావా లని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు. అదే విధంగా .. ప్రతి రోజు నిర్వహించే పరీక్షలో ఏదైనా ప్రశ్నకు సమాధానం రాయలేక పోతే,తర్వాత రోజు ఆ ప్రశ్న కి సంబం ధించిన జవాబు ను పదే పదే రాయా లన్నారు... ఆదివారం రోజు కూడా కష్టపడి చదవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.. హోలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్ట్‌లలో విద్యార్థులు వారు భవిష్య త్తులో ఏమి కావాలనుకుంటున్నారో రా శారని, అందుకోసం కష్టపడి చదవా లని కలెక్టర్ విద్యార్థులకు సూచిం చారు.. ఉపాధ్యాయులు పాఠాలు ఏ వి ధంగా చెప్తున్నారు,, భోజనం రుచిగా ఉంటు ందా , భోజనం సరిపడినంత పెడుతు న్నారా, అని కలెక్టర్ విద్యార్థు లను ఆరా తీశారు.. ఉపాధ్యాయులు పాఠా లు బాగా చెబుతున్నారని, ఏ సందే హా లు ఉన్నా వెంటనే వాటిని అర్థ మయ్యే విధంగా చెబుతున్నారని, అన్నం సరిగా ఉడకడం లేదని, కోడి గుడ్డు, సాంబార్ లో కూరగాయలు సరి గ్గా ఉడకడం లేదని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కలెక్టర్ వంట గది ని పరిశీలిస్తూ, విద్యార్థుల నుండి ఫిర్యా దులు రాకుండా అన్నం, కోడి గుడ్డు, సాంబార్ లో కూరగాయలు బా గా ఉడకబెట్టాలని, మెనూ ప్రకారం భోజనం రుచిగా, శుచిగా వంటలు చేయాలని కలెక్టర్ వంట సిబ్బందిని ఆదేశించారు.. కార్యక్రమంలో డిఈఓ సుధాకర్, హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు నియోజకవర్గవ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరిగాయి. శనివారం పాణ్యం నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు కాటసాని చేత కేక్ కట్ చేయించి, భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ ప్రజల ఆత్మబంధువుగా పేరుగాంచిన కాటసాని మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షించాయి. ఈ కార్యక్రమంలో కల్లూరు 16 వార్డుల నాయకులు, ఓర్వకల్లు, గడివేముల, పాణ్యం మండలాల వైఎస్సార్సీపీ ప్రముఖులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## తైక్వాండో జిల్లా స్థాయి విజేతలకు అభినందన

**– క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన క్రీడలలో విజయానికి కీలకం: డాక్టర్ రవి కృష్ణ**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో :** ఇటీవల జరిగిన నంద్యాల జిల్లా స్థాయి తైక్వాండో ఓపెన్ టోర్నమెంట్ లో, కోచ్ లు సర్దార్, షానవాజ్ ల దగ్గర శిక్షణ పొంది విజేతలుగా నిలిచిన వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులను నంద్యాల క్రీడా సమాఖ్య కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఒలింపిక్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ అభినందించారు. సర్దార్ అలీ ఖాన్, షానవాజ్ శిక్షణలో తర్ఫీదు పొందిన ఎస్ డి ఆర్ స్కూల్, బాలాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్, బాల అకాడమీ, ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్, జ్యోతిర్మయి పాఠశాల, శ్రీ చైతన్య స్కూల్, ఉస్మానియా ఇంగ్లీష్ మీడియం స్కూల్, మున్సిపల్ హై స్కూల్ లకు చెందిన విద్యార్థులు వివిధ కేటగిరీలలో విజేతలుగా నిలిచి పతకాలు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ తైక్వాండో వంటి మార్షల్ ఆర్ట్స్ క్రీడలలో విద్యార్థులు పాల్గొనడం ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం ఇనుమడిస్తుందని అన్నారు. క్రీడలలో విజయం సాధించడానికి మంచి కోచ్ ల పర్యవేక్షణలో క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన కీలక పాత్ర వహిస్తుందన్నారు. జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచిన వారు భవిష్యత్తులో రాష్ట్రస్థాయి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. అనేక సంవత్సరాలుగా తైక్వాండో లో శిక్షణ ఇస్తున్న కోచ్ లు సర్దార్, షానవాజ్ లను ప్రత్యేకంగా అభినందించారు.

## మహిళల భద్రతకు 'శక్తి' కవచం: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :** జిల్లాలో మహిళలు, విద్యార్థినుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు, శక్తి టీం బృందాలు విద్యాసంస్థల్లో సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ మరియు పోక్సో చట్టాలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు అత్యవసర సమయాల్లో పోలీసులను సంప్రదించేందుకు శక్తి వాట్సప్ నంబర్ 7993485111ను సేవ్ చేసుకోవాలని సూచించారు. అలాగే గంజాయి, మాదకద్రవ్యాల సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1972కు కాల్ చేయాలన్నారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు జిల్లాలో 21,033 మంది శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకున్నారని ఎస్పీ వెల్లడించారు.

**ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లు:**
శక్తి వాట్సప్: 7993485111 అత్యవసర సేవలు: 112 / 100 సైబర్ క్రైమ్: 1930 చైల్డ్ హెల్ప్‌లైన్: 1098 మాదకద్రవ్యాల సమాచారం: 1972

## చింతలాయపల్లిలో వైభవంగా హిందూ సమ్మేళనం

**– ధర్మ పరిరక్షణకు సంకల్పం**



**కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్) :** చింతలాయపల్లి ఉత్సవ మండలంలో ఈ నెల 28వ తేదీన హిందూ ధర్మ సమ్మేళనం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. హిందూ సమాజ ఐక్యత, ధర్మ పరిరక్షణ, సంస్కృతి విలువల పునరుద్ధరణ లక్ష్యంగా ఈ సమ్మేళనం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా హిందూ సమాజంపై జరుగుతున్న దాడులు, అవమానాలు, మత మార్పిడుల ప్రభావం, సంస్కృతి క్షీణత వంటి అంశాలపై లోతైన చర్చ జరగనుంది. అలాగే యువతలో ధార్మిక చైతన్యం పెంపొందించడంతో పాటు హిందూ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని ప్రముఖ వక్తలు వివరించనున్నారు. హిందూ సమ్మేళనంలో 100కు పైగా హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరచనున్నారు. ధర్మ పరిరక్షణే లక్ష్యంగా సమాజం ఒక్కతాటిపై నిలవాలని పిలుపునిచ్చేలా ప్రసంగాలు సాగనున్నాయి.ప్రతీ హిందువు తన ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల పట్ల బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సమ్మేళనం ద్వారా హిందూ సమాజానికి దిశానిర్దేశం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామస్థులు, భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ పాంద్య సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ధర్మ ప్రచార వ్యవస్థ శ్రీనివాసులు, చింతరాయపల్లి చంద్రశేఖర్ రెడ్డి, రాము నాయక్, భవాని, రాజు పాల్గొనడం జరిగినది.

## ప్రభుత్వం కళాశాలలు, పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా

**– ఎంపీ బస్తిపాటి నాగరాజు**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :** జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు... నగరంలోని కే.వి.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీ నిధులు రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన షెడ్డును ఆయన ప్రారంభించారు...ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో గౌరవ మర్యాదలు లభిస్తాయన్నారు... ఎంత కష్టపడితే అంత ఫలితం వస్తుందని, విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.. అంతకుముందు తన ఎంపీ నిధులు కేటాయించి కళాశాలలో షెడ్డును నిర్మించిన ఎంపీ నాగరాజును కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.ఓ లాలెప్ప, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ ప్రభు చరణ్, మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ రీజనల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి ఆకస్మిక మృతి



**బండి ఆత్మకూర పల్లె వెలుగు డిసెంబర్ 27:** బండి ఆత్మకూరు చెందిన ఇటీవల సుధాకర్ రెడ్డి (67) శనివారం మధ్యాహ్నం ఆకస్మికంగా మృతి చెందారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంగా ఉన్న సుధాకర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శనివారం మధ్యాహ్నం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడినుండి ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించే ప్రయత్నంలో సుధాకర్ రెడ్డి ఆసుపత్రిలోనే గుండెపోటుతో కుప్పకూలిపోయారు. ఆస్పత్రిలో వైద్య సిబ్బంది సి పి ఆర్ చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అప్పటికే ఆయన మృతి చెందారని వైద్యులు ధ్రువీకరించారు. సుధాకర్ రెడ్డి కో రమాండల్ ఫర్టిలైజర్ కంపెనీలో రీజనల్ మేనేజర్ గా పని చేస్తూ కొద్ది కాలం క్రితమే పదవి విరమణ చేశారు. ఆయన సేవలకు మెచ్చిన కోరమాండల్ కంపెనీ మరో ఏడాది పాటు పనిచేయాలన్న కంపెనీ అభ్యర్థన మేరకు మరో ఏడాది రీజనల్ మేనేజర్ గా పని చేశారు. ఇటీవలే ఇంటి నిర్మాణం చేపడుతూ శనివారం ఇంటికి స్లాబ్ వేయించారు భోజన సౌకర్యాలు కల్పించారు. అంతలోనే అస్వస్థకు గురైన సుధాకర్ రెడ్డి శనివారం కన్నుమూశారు. ఆయన మృతితో గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. మంచి వ్యక్తిగా పేరు గడించిన సుధాకర్ రెడ్డి ఆకస్మికంగా మృతి చెందడంతో బంధువులతో పాటు ఆత్మీయులు కూడా కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.



## పక్క పంచాయతీలో రెవెన్యూ భూములు ,అభివృద్ధి ఆదాయం కోల్పోయిన భాగ్యనగరం గ్రామం





**దొర్నిపాడుడిసెంబర్ 27 పల్లె వెలుగు న్యూస్ :** దొర్నిపాడు మండలంలోని భాగ్యనగరం గ్రామం ఏర్పడి సుమారు 70 సంవత్సరాలు అవుతుంది, కానీ ప్రత్యేక గ్రామపంచాయతీ కానీ రెవిన్యూ భూములు గానీ మా గ్రామ పరిధిలో లేకపోవడంతో అభివృద్ధి, ఆదాయం కోల్పోతున్నామని గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కొత్తపల్లిసురేంద్ర, తాళ్లూరు రమేష్ నాయుడు, గ్రామ ప్రజలు పెద్దలు అంటున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామానికి చెందిన 266 ఎకరాల భూమి కొండాపురం గ్రామపంచాయతీ రెవిన్యూ లో ఉండగా, మిగతా సుమారు 600 వందలఎకరాల భూమి ఆర్లగడ్డ పరిధిలోగల జమ్మల దీన్నే గుబగుండం, దేవరాయపురం చింతగుంట, గ్రామపంచాయతీ రెవిన్యూల్లో ఉందన్నారు, దీంతో ప్రత్యేక గ్రామపంచాయతీ లేక ఆదాయం లేక అభివృద్ధి కొంటుపడిందన్నారు, ప్రత్యేక గ్రామపంచాయతీతోపాటు రెవెన్యూ ఆదాయం కూడా భాగ్యనగరం గ్రామానికి చెందేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని వారు కోరారు, ప్రత్యేక గ్రామపంచాయతీ తో రానున్న తరాల వారికి బాగుంటుందని వారు కోరుతున్నారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పంచాయతీలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది ,ఇందులో భాగంగా అధికారులు ,ప్రజాప్రతినిధులు స్పందించి మా గ్రామ పంచాయతీ రెవిన్యూ ఆదాయం వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు రైతులు పెద్దలు కోరుతున్నారు

## మహిమాన్వితంగా వెలుగొందుతున్న వాసాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం

### – సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి



**రుద్రవరం.పల్లె వెలుగు :** రుద్రవరం మండలంలోని వాసాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తుల కొంగు బంగారమై కోరిన కోరికలు తీర్చుతూ ఆధ్యాత్మిక వైభవంతో విరాజిల్లుతున్నదని శిరివెళ్ల సహకార సంఘ సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం రుద్రవరం మండలం కొండ మాయపల్లె పొలిమేరలో వెలసిన శ్రీ వాసాపురం వేంకటేశ్వర స్వామి ఆలయంలో శిరివెళ్ల సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దినదిన ప్రవర్తమానంగా కోరిన కోరికలు తీర్చుతూ భక్తుల కొంగు బం గారమై దేదీప్యమానంగా ఆధ్యాత్మిక వైభవంగా విరాజల్లుతున్న వాసాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆయన పూర్వజన్మ సుకృతంగా భావిం చారు. అన్ని దానాలలో కన్నా అన్నదానం మహా గొప్పదని ఈ సందర్భంగా చైర్మన్ కొండమడుగుల శ్రీని వాసరెడ్డి పేర్కొన్నారు. కొండమడుగుల శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఉచిత అన్నదాన కార్యక్రమంలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలో మరియు భక్తుల సహాయార్థంలో తరించారు.

### రాజకీయ పార్టీలు బూత్ లెవెల్

# ఏజెంట్లను వెంటనే నియమించుకోవాలి

### – జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :** ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను వెంటనే నియమించుకోవాలని, ప్రస్తుతం జరుగుతున్న మార్పులు, చేర్పుల విషయాల్లో బిఎల్ఓ లకు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి రాజకీయ పార్టీ ప్రతినిధు లకు తెలియ జేశారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాజకీయ పార్టీలు అన్ని పోలింగ్ కేంద్రాలకు బూత్ స్థాయి ఏజెంట్లను (BLA\T) నియమించాలని సూచించారు. తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు BLO లతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటర్ల జాబితాలో అస్పష్టమైన, సంబంధం లేని ఫోటోలు, అసంబద్ధమైన నమోదులను తొలగించడం లో బూత్ లెవల్ ఏజెంట్లు బి ఎల్ వో లకు సహకరించాలని కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. ఓటర్ల మ్యాపింగ్ లో కర్నూలు జిల్లా రాష్ట్రం లో 14వ స్థానంలో 47.90% తో ఉందని, జనవరి చివరి నాటికి గ్రామీణ ప్రాంతాల్లో 75%, పట్టణ ప్రాంతాల్లో 85% మ్యాపింగ్ జరిగే లాగా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. సరిగా పనిచేయని ఇద్ద రు బిఎల్ ఓలను సస్పెండ్ చేశామని, తప్పులు చేస్తే బిఎల్ఓ లపై చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. బిఎల్ఓ ల జాబితాను రాజకీయ పార్టీల ప్రతి నిధులకు ఇవ్వాలని, అలాగే బూత్ లెవెల్ ఏజెంట్ల వివరాలు కూడా రాజకీయ పార్టీల నుండి సేకరించు కొని బీఎల్ఓ లకు అందజేయాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు. డిఆర్ఓ వెంకటనారాయణమ్మ మాట్లా డుతూ... ఓటర్లు నమోదు కొరకు నిర్దేశించిన ఫారం తో పాటు మంచి కలర్ ఫోటోలను సమర్పించాలని, జూనియర్ కాలేజీ ల్లో 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులను క్రొత్త ఓటర్లు గా నమోదు చేసుకునే చర్యలు చేపడతామని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజే శారు. అంతకు ముందు కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు త్రైమాసిక తనిఖీలో భాగంగా కలెక్టరే ట్ లో ఉన్న ఈవీఎం గోడౌన్ ను రాజ కీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేసి, అక్కడ చేపడుతున్న భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సమావేశంలో డిఆర్ఓ వెంకటనారాయణమ్మ ,బహుజన సమా జ్ వాదీ పార్టీ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ తరపున గట్టు అన్వేష్ , జనసేన పార్టీ తరపున తల్లా మంజునాథ్ ( డైరెక్టర్ , వాల్మీకి కార్పొరేషన్), బిజెపి పార్టీ తరపున పి.టి.సాయి ప్రదీప్ , కాంగ్రెస్ పార్టీ తరపున బజారన్న , ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ మురళి హాజరయ్యారు

## కార్మిక,కర్షకులకి,బడుగు బలహీన వర్గాలకు దండ అండ

### – సిపిఐ జెండాకు వందేళ్ళు





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 27 :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ద కాలంగా పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు, కార్మిక కర్షకులకు అండగా ఉంటూ అనేక పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించిన ఘనత సిపిఐ కి ఉందని సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు యు. ఈరమ్మ అన్నారు. శనివారం ఉదయం ఎమ్మిగనూరు పట్టణంలో గొట్టులు బీడు లోనీ రాఘవేంద్ర నగర్ లో సిపిఐ శత వార్షికోత్సవం సందర్భంగా సిపిఐ జెండాను సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు యు. ఈరమ్మ ఎగురవేశారు. పెద్దబావి దగ్గర సిపిఐ జెండా ను సిపిఐ సీనియర్ నాయకులు దాదావలి ఎగిరివేశారు. అనంతరం సిపిఐ నాయకులు వీరేష్, విజయేంద్ర, యు. ఈరమ్మ,,సమీఉల్లా, మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నిర్బంధకాండకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 1925 డిసెంబరు 26న కాన్పూర్ (ఉత్తరప్రదేశ్) గడ్డపై భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) ఆవిర్భవించి గడిచిన 100 ఏళ్ళ కాలంలో ఎన్నో వీరోచిత పోరాటాలు, మహోన్నత త్యాగాలు, మహత్తర విజయాలకు సీపీఐ ప్రతీకగా నిలిచిందని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కమ్యూనిస్టులను అరెస్టు చేసి మీరట్ కుట్ర కేసుల్లాంటి అనేక తప్పుడు కేసులు బనాయించి దశాబ్దాల పాటు జైళ్ళలో పెట్టారన్నారు. స్వాతంత్ర్యం తరువాత ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంటులో పనిచేసిందన్నారు..రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన లౌకిక, ప్రజాస్వామ్య, ఫెడరల్ వ్యవస్థలు మతతత్వ ఫ్యాసిస్టుల శక్తుల దాడికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడి ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులపై ఉందన్నారు. కుల, మత రహిత సోషలిస్టు సమాజ నిర్మాణం కమ్యూనిస్టుల లక్ష్యమని, ఆ లక్ష్యం కోసం, మెరుగైన భారతదేశం కోసం కమ్యూనిస్టులు నిరంతరం పోరాడుతామని ఉద్ఘాటించారు. ఈ విప్లవాత్మక, సాహసోపేతమైన ప్రస్థానం ఇప్పుడు 101 వ సంవత్సరంలోకి అడుగుపెడుతోందన్నారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొని వేలాదిమంది కార్మికులను చైతన్యం చేసి స్వాతంత్ర పోరాటంలో భాగస్వామ్యం చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ కె దక్కుతుంది అని ఆయన కొనియాడారు. దేశ స్వాతంత్రం కోసం అనేక పోరాటాలు చేసి ఎంతోమంది కమ్యూనిస్టు నాయకులు జైలు జీవితం గడిపారని ఆయన అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు చేసి దేశానికీ సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని నినదించి ఆ పోరాటాలతోనే స్వాతంత్రం సాధించిందని అన్నారు. ఇప్పుడు అధికారం చాలయిస్తున్న మతోన్మాద బిజెపి ఆనాడు ఏ ఉద్యమాలు చేయకుండా స్వాతంత్ర పోరాటంలో పాల్గొనకుండా ఇప్పుడు అధికారం అనుభవిస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ మతాల మధ్య చిచ్చుల పెడుతూ దేవుడి పేరుతో పబ్బం గడుపుకుంటూ కులాల పేరుతో గొడవలు పెడుతూ చోద్యం చూస్తుందని ఆయన విమర్శించారు. ఆనాటి నుండి నేటి వరకు ఎర్రజెండా అప్పుడు ఇప్పుడు ఎప్పటికీ పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో నిత్యం ప్రజా పోరాటంలో ఉండి, ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి ప్రజల పక్షాన నిలబడిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన కొనియాడారు. ఏడాది కాలంగా భారత దేశ వ్యాపితంగా జరుగుతున్న సిపిఐ శాతవాసంతాల వేడుకలు ముగింపు సందర్భంగా జనవరి 18 వ తేదీన లక్షలాది మందితో భారీ ర్యాలీ, బహిరంగ సభ ఖమ్మం జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది కాబట్టి ఆ కార్యక్రమంలో కార్మికులు అందరూ పాల్గొవాలి అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య నాయకురాలు వాణి, రాములమ్మ,ఈరమ్మ, రేణుక, భాగ్యలక్ష్మి, లక్ష్మి, రజియా, ఈరమ్మ మాబి, మునెమ్మ, నరసింహులు, వీరాంజిగౌడ్, వీరేష్, రాములమ్మ, సావిత్రమ్మ, ఆసంబి, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి రెవెన్యూ క్లినిక్స్ నిర్వహణ

### – 29న ప్రజల అర్జీలకు పరిష్కారం
### – 7 విభాగాల్లో సేవలు . ఆర్డీఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహాశీల్దార్ల హాజరు
### – జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో :** జిల్లాలో ప్రజల రెవెన్యూ సంబంధిత సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ నెల 29వ తేదీ సోమవారం రోజున కలెక్టరేట్ ఆవరణలో జిల్లా స్థాయి రెవెన్యూ క్లినిక్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో మొత్తం 7 రెవెన్యూ క్లినిక్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ క్లినిక్స్‌లో ప్రజల నుంచి రెవెన్యూ సంబంధిత అర్జీలను స్వీకరించి, వాటిని నమోదు చేసి, సమస్యల స్వరూపాన్ని బట్టి అక్కడికక్కడే పరిష్కార చర్యలు చేపడతామన్నారు. ఇందుకోసం సంబంధిత విభాగాలకు చెందిన ఆర్డీఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహాశీల్దార్లు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందిస్తారని తెలిపారు. రెవెన్యూ క్లినిక్స్‌ను ఈ విధంగా విభజించి నిర్వహించనున్నట్లు కలెక్టర్ వివరించారు.

రెవెన్యూ క్లినిక్ – 1 : రెవెన్యూ, గ్రామ, వార్డు సచివాలయ సేవలకు సంబంధించిన సమస్యలు
రెవెన్యూ క్లినిక్ – 2 : అడంగల్ సవరణలకు సంబంధించిన అంశాలు
రెవెన్యూ క్లినిక్ – 3 : 22ఎ, చుక్కల భూముల క్రమబద్ధీకరణ సంబంధిత సమస్యలు
రెవెన్యూ క్లినిక్ – 4 : అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించిన అంశాలు
రెవెన్యూ క్లినిక్ – 5 : రెవెన్యూ కోర్టు విచారణలు, ఆర్ఓఆర్ కేసులు
రెవెన్యూ క్లినిక్ – 6 : సర్వే, రీ–సర్వేకు సంబంధించిన సమస్యలు
రెవెన్యూ క్లినిక్ – 7 : దేవాదాయ, వక్ఫ్ భూముల సమస్యలు

ఈ రెవెన్యూ క్లినిక్స్‌లో ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ప్రత్యేక అర్జీలను నేరుగా సమర్పించవచ్చని, అర్జీల స్వీకరణతో పాటు నమోదు ప్రక్రియ కూడా జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# దళిత కాలనీల్లో మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు మొదటి ప్రాధాన్యత

## – నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి





**పల్లె వెలుగు నందికొట్కూర్. :** నంద్యాల జిల్లా పరిధిలోని ఎస్ సి, ఎస్టీ, బి సి, మైనారటీ ప్రజలు అధికంగా ఉండే దళిత కాలనీలలో తన ఎంపీ నిధులచే నిర్మాణం చేసే మినరల్ వాటర్ ప్లాంట్లకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, స్కూల్లు, ప్రభుత్వం ఆసుపత్రులు, ఆర్ టీ సి బస్టాండ్లతో పాటు నిరుపేదలు అధికంగా ఉన్న కాలనీ లలో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి శుద్ధి చేసిన మంచినీరు అందించే ందుకు కృషి చేస్తున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం నంద్యాల జిల్లా నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పగిడ్యాల రోడ్డులోని బైరెడ్డి నగర్, సి ఎస్ ఐ పాలెం, సంతగేటు స్కూల్ సమీపంలో, ప్రభుత్వం ఆసుపత్రి ఆవరణలో, ఆర్ టీ సి కొత్త బస్టాండ్ ఆవరణలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ నిధులు రూ. 35 లక్షలతో నూతంగా మినరల్ వాటర్ ప్లాంట్లు నిర్మాణం పూర్తి చేసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ప్రజల ప్రజల దాహార్తిని తీర్చేందుకు, ఎంపీ నిధులు ఎక్కువ ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా మినరల్ వాటర్ ప్లాంట్ల వద్ద క్యూ పద్ధతి, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. శుద్ధి చేసిన మంచినీరుతో ఎక్కువ రోగాలు దూరం అవుతాయని, కలుషిత నీటికి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంది కొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ చాంద్ బాషా, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, రైల్వే జోనల్ వినియోగదారుల సలహా కమిటీ మెంబర్ నాగేశ్వరావు, మురలీధర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రఘు రామిరెడ్డి టి.డీ.పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆత్మీయ ముఖ్య నేతల రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

### – ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ గిరిజనులకు పిలుపు.

### – బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరిస్తే చితికిపోవడం కాయం..

**పల్లె వెలుగు నంద్యాల రూరల్ :** గుంటూరులో జరిగే గిరిజనుల ఆత్మీయ ముఖ్య నేతల సమావేశానికి గిరిజనులంతా ఐక్యమత్యమై స్వచ్ఛందంగా తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ గిరిజనులకు పిలుపునిచ్చారు. గిరిజన జాబితాలోకి బి.సి–ఎలో ఉంటూ, సమాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, విద్యా, ఉద్యోగపరంగా ఎంతో అభివృద్ధి చెందిన బోయ వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్చాలన ఆలోచనలను ప్రభుత్వం ఉపసంహరించుకునేంతవరకు ఈ ఉద్యమం ఆగే ప్రసక్తే లేదని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు. అదేగాని జరిగితే గిరిజనులకు అభివృద్ధికి ఆమడ దూరంలో పెట్టిన వారవుతారన్నారు శనివారం నంద్యాల పట్టణంలోని స్థానిక జిపిఎస్ కార్యాలయం నుండి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 28వ తేదీన ఆదివారం గుంటూరు పట్టణంలో ఏసీ కాలేజ్ ఎదురుగా అంబేద్కర్ భవనం నందు రాష్ట్రంలోని గిరిజనుల ముఖ్య నేతల సమావేశం నిర్వహిస్తున్నామని, భవిష్యత్ కార్యాచరణ కొరకై గిరిజన ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లోని పాలక ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, రాజ్యాంగాన్ని ఉల్లంఘించి అంబేద్కర్ గిరిజనులకు, బడుగు బలహీన వర్గాలకు సమానత్వం కోసం "కల్పించిన రిజర్వేషన్కు గండికొట్టి నాటకీయ, రాజకీయ సమరంలో అన్నదమ్ముళ్ల ఉన్న కులాల మధ్య చిచ్చు పెట్టి రిజర్వేషన్ అనే ఆయుధాన్ని ఎక్కుపెట్టి, భవిష్యత్తు రాజకీయ అధికారం కోసం కుట్రలు, కుతంత్రాలు చేస్తూ మోసపూరితమైన విధానంతో తప్పుడు సలహాలు, చెప్పుడు మాటలతో గిరిజన తెగల రిజర్వేషన్స్ లోనికి సామాజిక కులాలను తీసుకోచ్చే ప్రయత్నాలు ప్రారంభించి నీతిమాలిన రాజకీయాలకు పూనుకుందన్నారు.



గిరిజన హక్కుల సాధనకై, రాజకీయ రిజర్వేషన్ కొరకై ప్రతి ఒక్క గిరిజన బిడ్డలు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి మన హక్కులను కాపాడుకోవాలని జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ పిలుపునిచ్చారు. 78 సంఎఎల రాజ్యాంగ చరిత్రలో ఇంకా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరిజనుల సమాజంలోనికి బోయలకు ఎస్టి . రిజర్వేషన్లో స్థానం కల్పిస్తున్నాం, చేరుస్తున్నాం అంటూ ఏ ప్రభుత్వం వచ్చిన దుర్మార్గపు ఆలోచనతో దుస్సాహసం చేయటం ఎంతవరకు సమంజసం? గిరిజనుల సాంప్రదాయ హక్కులను, మనోభావాలను కాపాడుతాం అని చిలకపలుకులు పలికిన పాలకులు, నేటి రాజకీయ పరిణామాలు చూస్తే స్వార్థ రాజకీయాలతో అన్నదమ్ములుగా ఉన్న గిరిజనులకు, బోయలకు మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నాలు చేస్తున్నారనే విషయం స్పష్టంగా తెలుస్తోందని అన్నారు.ఇదేనా గిరిజనులకు ప్రభుత్వాలు చేసే సామాజిక న్యాయం? ఆలోచించండి గిరి జనులారా! మేల్కోండి మనకు జరిగే అన్యాయాన్ని ఎదుర్కొండి. బావితరాల గిరిజనుల భవిష్యత్తును కాపాడండి అని అన్నారు.

# వరి సాగులో ఆల్టర్నేట్ వెట్టింగ్ అండ్ డ్రైయింగ్ ( A W D )పై LSC సమావేశం



**నెల్లూరు. పల్లెవెలుగు ప్రతినిధి :** కోషర్ క్లైమేట్ ఇండియా మరియు జీకేఎఫ్ అగ్రోఫారెస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా వరి సాగులో ఆల్టర్నేట్ వెట్టింగ్ అండ్ డ్రైయింగ్ ( A W D ) పద్ధతిపై నెల్లూరు జిల్లా, పొదలకూరు మండలం, చెన్నారెడ్డి పల్లి గ్రామంలో స్థానిక భాగస్వామ్య సంప్రదింపు ( L S C ) సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశం ద్వారా వరి సాగులో A W D పద్ధతి గురించి రైతులు మరియు స్థానిక భాగస్వాములకు అవగాహన కల్పించడం, నీటి వినియోగాన్ని తగ్గించడం, మీథేన్ వాయు ఉద్గారాలను తగ్గించడం మరియు వాతావరణ అనుకూల, స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ సమావేశంలో విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ( V A Oమమత గారు,సుబ్బారెడ్డి గారు, కోషర్ క్లైమేట్ ఇండియా నుండి నవీన్ కుమార్ గారు, అలాగే జీకేఎఫ్ అగ్రోఫారెస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ నుండి జాని పాషా గారు, గఫూర్ గారు మరియు జిల్లా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు గారు పాల్గొన్నారు. సమావేశంలో అధికారులు మరియు ప్రాజెక్ట్ ప్రతినిధులు వరి సాగులో A W D పద్ధతిని అమలు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని సమర్థవంతంగా తగ్గించవచ్చని, పంట దిగుబడిని కొనసాగించవచ్చని వివరించారు. రైతుల భాగస్వామ్యం మరియు అవగాహన ఈ పద్ధతి విజయవంతంగా అమలుకు కీలకమని తెలియజేశారు.సమావేశం చివరలో జరిగిన పరస్పర చర్చలో రైతులు మరియు ఇతర భాగస్వాములు తమ అభిప్రాయాలను వెల్లడించి, వరి సాగులో %ూఔణ% పద్ధతిని స్వీకరించేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. రైతులకు సాంకేతిక మార్గదర్శనం మరియు నిరంతర సహకారం అందించేందుకు కోషర్ క్లైమేట్ ఇండియా మరియు జీకేఎఫ్ అగ్రోఫారెస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ తమ కట్టుబాటును మరోసారి ప్రకటించాయి.కోషర్ క్లైమేట్ ఇండియా మరియు జీకేఎఫ్ అగ్రోఫారెస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం చెన్నారెడ్డి పల్లి గ్రామంలో వరి సాగులో ఆల్టర్నేట్ వెట్టింగ్ అండ్ డ్రైయింగ్ ( A W D ) పద్ధతిపై L S C సమావేశాన్ని నిర్వహించాయి. ఈ సమావేశంలో నీటి పొదుపు, మీథేన్ వాయు ఉద్గారాల తగ్గింపు మరియు వాతావరణ అనుకూల వ్యవసాయం పై అవగాహన కల్పించారు. సమావేశంలో V A O మమత గారు, సుబ్బారెడ్డి గారు, కోషర్ క్లైమేట్ ఇండియా నుండి నవీన్ కుమార్ గారు మరియు జీకేఎఫ్ అగ్రోఫారెస్ట్రీ నుండి జాని పాషా, గఫూర్, జిల్లా కోఆర్డినేటర్ బోడేద్దుల వెంకటేశ్వర్లు గారు మరియు కోఆర్డినేటర్ లు, రైతులు పాల్గొన్నారు. రైతులు A W D పద్ధతిని వరి సాగులో అమలు చేయడానికి ఆసక్తి వ్యక్తం చేశారు.

# బేస్ క్యాంపు మరో ప్రోక్ లైనర్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 27 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్ణపాడు అటవీ భూముల్లో అక్రమంగా మట్టిని తవ్వుతూ పట్టుబడిన మరో ప్రోక్ లైనరు శనివారం ఓంకారం బేస్కు చేరింది. నాలుగు రోజుల క్రితం ఈర్ణ పాడు అటవీ భూముల్లో మట్టిని తవ్వుతూ పట్టుబడిన ఓ ప్రోక్ లైనర్ ను ఓంకారం బేస్ కు చేర్చడం జరిగింది. నాలుగు రోజుల నుండి అటవీ భూములలో వదిలిపోయిన మరో ప్రోకలైనర్ కోసం అటవీ అధికారులు నాలుగు రోజులుగా కాపు కాశారు. శనివారం ప్రోక్ లైనర్ సంబంధికులు అక్కడికి రావడంతో డ్రైవర్ సహాయంతో ప్రోకలైనర్ ను ఓంకారానికి తరలించారు.

# పాసుపుస్తకాల పంపిణీకై గ్రామసభలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 27:** కొత్త పాసుపుస్తకాల పంపిణీకై వచ్చే ఏడాది జనవరి నుండి గ్రామ సభలు నిర్వహిస్తామని బండి ఆత్మకూరు మండల తాసిల్దార్ పద్మావతమ్మ శనివారం పేర్కొన్నారు. జనవరి 2న ఏ కోడూరులోనూ మూడున కాకనూరు గ్రామంలోనూ,ఏడవ తేదీ ఎర్రగుంట లోను,8న పర మటూరులోనూ 9న పెద్దదేవలాపురం గ్రామంలో గ్రామ సభలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రీ సర్వే పూర్తి అయిన గ్రామాలలో కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ గాను గ్రామ సభలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత పట్టాదారులు%ఓ% రైతులు తమ గ్రామాలలో నిర్ణయించిన తేదీన గ్రామ సభకు హాజరై కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను స్వీకరించాలని తాసిల్దార్ విజ్ఞప్తి చేశారు. గ్రామ సభలో అన్ని పాత పట్టాదారు పాసుపుస్తకాలు తప్పనిసరిగా అప్పగించాల్సి ఉంటుందని వాటి స్థానంలో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు అందజేయడం జరుగుతుందని తాసిల్దార్ పద్మావతమ్మ పేర్కొన్నారు.

# మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా 'నేనూ నా లల్లీ ' చిత్ర ట్రైలర్ లాంచ్



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో :** స్టోరీ, స్క్రీన్ ప్లే, లిరిక్స్, ప్రొడ్యూజర్, డైరీక్టర్ ఎన్ఎన్ఆర్ చౌదరి దర్శకత్వంలో తెరకెక్కిన 'నేనూ నాలల్లీ' చిత్ర ట్రైలర్ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈరోజు తన నంద్యాల క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హీరో చౌదరి, హీరోయిన్ తస్లీమ్, మెయిన్ రోల్ ఎస్ఐ క్యారెక్టర్ దూదేకుల దస్తగిరి (గోస్పాడు), శేషు (జబర్దస్త్) , సహాయ దర్శకులు మండెం శ్రీధర్ , హేమ సుందర్, పద్మ జయంతి తదితరులు మంత్రి ఫరూక్ ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ సినిమా రంగంలో కొత్త ప్రతిభను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ట్రైలర్ ఆసక్తికరంగా ఉందని, చిత్ర యూనిట్ అందరికీ తన శుభాకాంక్షలు తెలియజేశారు. సినిమా ఘనవిజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ట్రైలర్ లాంచ్ అనంతరం చిత్ర బృందం మంత్రి ఫరూక్ కి ధన్యవాదాలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు డిఓపి శ్రీనివాస చారి , ఫైట్స్ మాస్టర్ తుఫాన్, డాన్స్ మాస్టర్స్ కపిల్ , ఆర్ట్ డిపాటిమెంట్ నాని పండు , మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎల్ రాజా మరియు స్థానిక నాయకులు మరియు మంత్రి అనుచరులు తదితరులు పాల్గొన్నారు.



# సాంకేతికతతో సామాన్యులకు మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- అంగన్‌వాడీ టీచర్లకు 5జీ స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో :** సామాన్య ప్రజలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేసి, మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శనివారం నంద్యాలలోని మంత్రి క్యాంప్ కార్యాలయం నందు అం గన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం తరపున 5జీ స్మార్ట్ మొబైల్ ఫోన్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల వివరాలు, వారి ఆరోగ్య స్థితిగతులు మరియు ఇతర కీలక సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేందుకు వీలుగా ఈ 5జీ మొబైల్స్‌ను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించుకోవడం ద్వారా పాలనలో పారదర్శకత పెరుగుతుందని, తద్వారా లబ్ధిదారులకు వేగంగా సేవలు అందుతాయని మంత్రి ఫరూక్ వివరించారు. చిన్నారుల విషయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మరింత బాధ్యతగా వ్యవహరించాలని, వారి ఎదుగుదలకు తోడ్పడాలని మంత్రి సూచించారు. అం గన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలకు సంబం ధించి ఎటువంటి సమస్యలున్నా వాటిని సకాలంలో పరిష్కరిస్తామన్నారు. ఏదైనా ఇబ్బంది ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకురావాలి” అని మంత్రి ఫరూక్ అంగన్వాడి కార్యకర్తలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# అధిక ధరలకుఅమ్మితేకఠినమైన చర్యలు తప్పవు ఏడీఏ



**సి బెళగల్ పల్లెవెలుగు డిసెంబర్ 27 :** సి బెళగల్ మండలంలోని అన్ని ఎరువు మందు దుకాణాలు, మన గ్రోమోర్ సెం టర్, ఓం శ్రీ నాగ సాయి ఏజెన్సీస్, శివ సాయి ఫర్టిలైజర్ ,ఓం శ్రీ మురళి సాయి, శ్రీ మంజునాథ మరియు మన అగ్రి స్టోర్, అన్న పూర్ణ ఫర్టిలైజర్ నందు, ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.ఎమ్.డి.ఖాద్రీ పాటు మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎరువు మందుల దుకాణాలను సందర్శించి స్టాక్ రిజి స్టర్లను మరియు బిల్లులను తనిఖీ చేశారు అదేవిధంగా ఎరువు పురుగుమందులను అధిక ధరలకుఅమ్మితే వారి పైన చట్ట పరమైన చర్యలు తీసుకోబడును అని లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుంది అని తెలిపారు. యూరియా నిలువలను ప్రతి రోజు స్టాక్ నిల్వ బోర్డులో ప్రదర్శించాలన్నారు. యూరియాను ఎమ్మార్పీ ధరల కన్నా అధికంగా అమ్మిన యెడల వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవడం అని తెలియజేశారు. రైతులు కూడా తప్పకుండా రసీదు బిల్లులు పొందాలని తెలిపారు. ఏ ఎరువు దుకాణం నందు అక్రమంగా యూరియా నిల్వ ఉంచిన అట్టి వారిపై చర్యలు తీసుకోబడును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మరియు డీలర్ సోదరులు పాల్గొనడం జరిగినది.

# శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సంద ర్భంగాదివంగత బీవీ మోహన్ రెడ్డి స్మారకార్థం నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల పోస్టర్లనుఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 27 :** ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడు తూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. జాతర వంటి పవిత్ర సందర్భాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం సాంస్కృతిక, సామాజిక ఐక్యతకు దోహదపడుతుందన్నారు. మా తండ్రి బీవీ మోహన్ రెడ్డి ని స్మరించుకుంటూ, వారి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఈ రాష్ట్ర స్థాయి పోటీలు యువ క్రీడాకారులకు మంచి వేదికగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్రీడా నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల బిషప్ బంగ్లాలో ఘనంగా క్రిస్మస్ ఆత్మీయ విందు

**- ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి ఎన్ఎండి ఫరూక్.**





**పల్లె వెలుగు నంద్యాల :** క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నంద్యాల డయాసిస్ బిషప్ కామనూరి సంతోష్ ప్రసన్న రావు దంపతులు స్థానిక బిషప్ బంగ్లాలో ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు కార్యక్రమం శుక్రవారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బిషప్ బంగ్లాకు చేరుకున్న మంత్రి ఫరూక్ కు బిషప్ సంతోష్ ప్రసన్న రావు దంపతులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల ప్రాంతం మొదటి నుండి మత సామరస్యానికి పెట్టింది పేరు అని. ఇక్కడ హిందూ, ముస్లిం, క్రైస్తవ సోదరులు పండుగ ఏదైనా కలిసి జరుపుకోవడం మన గొప్ప సాంప్రదాయమన్నారు . బిషప్ గారు ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ విందులో నేను పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. నంద్యాల జిల్లాలో క్రైస్తవ సంస్థలు విద్యా మరియు వైద్య రంగాల్లో అద్భుతమైన సేవలు అందిస్తున్నాయని . ఎంతో మంది నిరుపేదలు ఈ సంస్థల ద్వారా ఉన్నత చదువులు చదువుకుని సమాజంలో గొప్ప స్థాయిలో ఉన్నారన్నారు. ముఖ్యంగా నంద్యాల డయాసిస్ బిషప్ సంతోష్ ప్రసన్న రావు గారి నాయకత్వంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలు నిజంగా గర్వకారణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్స్ సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని. ముఖ్యమంత్రి గారి ఆదేశానుసారం క్రైస్తవ సోదరుల సమస్యల పరిష్కారానికి, చర్చిల మరమ్మతులకు, క్రిస్మస్ కానుకల పంపిణీకి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. క్రిస్టియన్స్ విద్యార్థుల కోసం ఉన్నత విద్యా పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగ ప్రేమ, కరుణ మరియు క్షమకు ప్రతీక అని. ఆయన బోధనలు పాటించడం ద్వారానే ప్రపంచంలో శాంతి నెలకొంటుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు చూపిన సేవా మార్గంలో నడవాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి గారిని బిషప్ దంపతులు శాలువా కప్పి , పుష్పగుచ్ఛం మరియు జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నంద్యాల బిషప్ సంతోష్ ప్రసన్న రావు మాట్లాడుతూ లోకరక్షకుడు యేసుక్రీస్తు భూమిపైకి శాంతి దూతగా విచ్చేశారని, ఆయన చూపిన ప్రేమ మార్గం నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. కుల, మతాలకు అతీతంగా అందరూ సోదరభావంతో మెలగాలన్నదే క్రిస్మస్ ఉద్దేశమని చెప్పారు. నంద్యాల డయాసిస్ పరిధిలో ఆధ్యాత్మిక సేవలతో పాటు విద్యా, వైద్య రంగాలలో నిరుపేదలకు నాణ్యమైన సేవలు అందించడానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని బిషప్ వివరించారు. ఈ ఆత్మీయ విందుకు విచ్చేసిన మంత్రి ఫరూక్ గారికి, ఇతర ప్రముఖులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) జనార్దన్ రెడ్డి, ఉర్దూ డీఐ అస్మద్దీన్, ఒకటో పట్టణ సీఐ సుధాకర్ రెడ్డి, సెక్రటరీ ప్రభుదాస్ , మాజీ కౌన్సిలర్ కృపాకర్, 33వ వార్డు టిడిపి ఇంచార్జి జోసఫ్ , జార్జ్, శరత్ మరియు పలువురు క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు ప్రముఖులు ఈ ఆత్మీయ విందులో పాల్గొన్నారు.

# దేశ రక్షణకై కమ్యూనిస్టుల ఐక్యత అనివార్యం

**- సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ పిలుపు.**

**- మోడీ ప్రభుత్వ పతనానికి నంద్యాల వేదికగా నాంది పలకాలి.**

**- నాడు బ్రిటీష్‌వారితో పోరాటం. నేడు మతతత్వ శక్తులపై పోరాటం.**

**- సిపిఐ శతజయంతి ఉత్సవాల్లో గర్జించిన కమ్యూనిస్టు నేతలు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో :** భారత రాజ్యాంగాన్ని మనుస్మృతిగా మార్చాలని చూస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ శక్తుల పతనానికి కమ్యూనిస్టుల ఐక్యతే పునాది కావాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కె. రామకృష్ణ పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతజయంతి ఉత్సవాల సందర్భంగా శని వారం నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో “కమ్యూనిస్టుల ఐక్యత - నేటి ఆవశ్యకత” అనే అంశంపై సదస్సు జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన కమ్యూనిస్టుల బలిదానాల వల్లే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామన్నారు. దేశంలో వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీలు కాంగ్రెస్, కమ్యూనిస్టు లేనని, స్వాతంత్రోద్యమంలో పాల్గొనకుండా బ్రిటీష్ వారికి వత్తాసు పలికిన చరిత్ర ఆర్ఎస్ఎస్‌దని ఎద్దేవా చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 4,500 మంది బలిదానాలతో 3,000 గ్రామాల్లో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సిపిఐదేనని గుర్తుచేశారు. ?మోడీ పాలనలో అధికారంలోకి వచ్చాక దేశంలో రూపాయి విలువ పాతాళానికి పడిపోగా, నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకుతున్నా యని విమర్శించారు. సిబిఐ, ఈడి, ఎన్నికల సంఘం వంటి స్వయం ప్రతిపత్తి గల సంస్థలను గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్షాలను వేధిస్తున్నారని మండిపడ్డారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చేలా నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం దుర్మార్గమన్నారు. 2004లో




కమ్యూనిస్టుల అండతోనే ఉపాధి హామీ, సమాచార హక్కు వంటి చట్టాలు సాధ్యమయ్యాయని వివరించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కె. రామాంజనేయులు, పి. రామచంద్రయ్య మాట్లాడుతూ నేపాల్ దేశంలో ఇటీవల 10 కమ్యూనిస్టు పార్టీలు కలిసి ఒకే నేపాల్ కమ్యూనిస్టు పార్టీగా అవతరిం చాయని, మన దేశంలో కూడా కమ్యూనిస్టు పార్టీలన్నీ కలవాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. అడవుల్లో మావోయిస్టులను బూటకపు ఎన్‌కౌంటర్ల పేరుతో చంపడం హేయమైన చర్య అని ఖండించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాజధాని పేరుతో మళ్ళీ భూసేకరణ చేస్తూ తన సన్నిహితులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రైతులకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకోని ప్రభుత్వం, కార్పొరేట్ల రుణాలను మాత్రం లక్షల కోట్లలో మాఫీ చేస్తోందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి, వైసిపిలకు ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టులు మూడవ శక్తిగా ఎదగాల్సిన సమయం ఆసన్నమైందని వారు పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్, సిపిఎం సీనియర్ నాయకులు శంకరయ్య, ఉమ్మడి జిల్లా సిపిఐ సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు మురళి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య, రాధాకృష్ణ, భార్గవ్ రఘురామమూర్తి, భాస్కర్, నాగరా ముడు, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శులు లక్ష్మీదేవి, సిపిఐ నాయకులు మోటా రామ ుడు, సోమన్న తదితర వామపక్ష నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జిల్లా సాధన జేఏసీతో

# స్థంభించిన గోనెగండ్ల



- సంపూర్ణ మద్దత్తు తెలిపిన గోనెగండ్ల ప్రజలు
- జేఏసీ త్వరలో కార్యాచరణ అధికారిక ప్రకటన
- స్థంభించిన ట్రాఫిక్ పోలీసులతో వాగ్వదం





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 27 :** ఎమ్మిగనూరు జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున రాస్తా రోకో నిర్వ హించడం తో కాసేపు గోనెగండ్ల స్తంభించింది. ఉద్యమానికి ప్రజలు సంపూర్ణ మద్దత్తు తెలిపి కార్యక్రమనీకి ఆయువు పో శారు. తక్షణమే యెమ్మిగనూరు జిల్లా ప్రకటన చేస్తూ ఆదోని నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తూ అన్ని నియో జకవర్గం వర్గాల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ చేస్తున్న ఉద్యమానికి ఊపిరి గా ఉంటామని యెమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు సంపూర్ణ మద్దత్తు ని తెలియజేయడం చాలా సంతోషం గా ఉందని జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇక ప్రభు త్వం ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన సహించం అని త్వరలో అన్ని నియోజకవర్గం ల లో నిరసన కార్యక్రమలు ఉంటాయని రాజేష్ రంగయ్య చిన్ని ప్రసాద్ పరమేష్ చార్లెస్ లు హెచ్చరించారు. ఆదోని జిల్లా ప్రకటన చేసిన జిల్లా అడ్మినిస్ట్రేషన్ కార్యా లయాలు అన్ని యెమ్మిగనూరు పరిధిలో ఉండాలని డిమాండ్ చేశారు. త్వరలో జేఏసీ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటన ఉంటుంది అని అధికారికంగా ప్రకటన చేస్తాం అని కార్యాచరణ బట్టి ఉద్యమలు ఉంటాయని యెమ్మి గనూరు జిల్లా సాధన కై ఎంతవరకైనా మేము సిద్ధం అని జేఏసీ నాయకులు తెలిపారు. రైల్వే లైన్ తప్పా సామాన్య మానవుడు అభివృద్ధి కి ప్రశాంతత జీవనం కి ఆర్థిక ఎదుగుదల కు వ్యవసాయ రంగానికి వాణిజ్య వ్యాపారాలకు నిలయం యెమ్మిగ నూరు అని బనవాసి ఫారం ప్రాంతం లో అప్పటికే నిర్మితం అయిన పాత క్వార్టర్ స్ ఉన్నాయని వాటిని మోడలింగ్ చేస్తే చాలని ప్రభుత్వం ఖర్చు కూడా తగ్గుతు ంది అని రంగయ్య తెలిపారు. కార్యక్రమం లో గోనెగండ్ల ప్రజలు జేఏసీ నాయకులు చార్లెస్ పరమేష్ లక్ష్మణ్ శ్రీను నర్సింహా తిమప్ప రాము నాని నర్సింహా ముని రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## కర్నూలులో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు: వాహనాల వేగానికి చెక్







**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు నగరంలో రహదారి భద్రతా చర్య లను పోలీసులు ముమ్మరం చేశారు. శనివారం కర్నూలు ఎస్డీపిఓ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో సంతోష్ నగర్ సర్కిల్ వద్ద భారీ డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన చోదకులకు బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వ హించి, మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేశారు. అనంతరం జాతీయ రహదారిపై వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా జిగ్‌జాగ్ బారికేడ్లను ఏర్పాటు చేశారు. అతివేగం వల్ల జరిగే ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు.

## ఆయుర్వేద శల్య, శలాక్య విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వైద్యులకు నిర్దిష్టమైన 58 సస్త్రచికిత్సలు నిర్వహించేందుకు అర్హత కల్పించండి



**పల్లె వెలుగు నంద్యాల రూరల్ :** 2020 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సెంట్రల్ కౌన్సిల్ ఫర్ ఇండియన్ సిస్టం ఆఫ్ మెడిసిన్ (పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఆయుర్వేద ఎడ్యుకేషన్) అమెండ్మెంట్ రెగ్యులేషన్స్-2020 ప్రకారం ఆయుర్వేద శల్య, శలాక్య విభాగాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వైద్యులకు నిర్దిష్టమైన 58 శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు అర్హత కల్పించబడింది. ఈ కేంద్ర నిబంధనలు అమల్లోకి వచ్చి ఐదు సంవత్సరాలు గడిచినప్పటికీ, అమలు చేయలేక పోయారు. ఈ నేపథ్యంలో, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయుర్వేద వైద్యులు 58 శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇస్తున్నట్లు ఆరోగ్య, వైద్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇటీవల ప్రకటించడం అత్యంత హర్షణీయం. ఇది ఆయుర్వేద వైద్య రంగానికి ఒక చారిత్రాత్మకమైన ముందడుగు. దశాబ్దాలుగా బెనారస్ హిందు యూనివ ర్సిటీ (బి హెచ్ యు) వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలలో శల్య, శలాక్య పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసే విద్యార్థులకు ఆయుర్వేద -ఆధునిక వైద్య శాస్త్రాల సమన్వయంతో (Integrated Approach) శిక్షణ ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఇంటిగ్రేటెడ్ విధానం ద్వారా వైద్యులు శాస్త్రీయంగా, సురక్షితంగా, సమర్థవంతంగా చికిత్స అందించగలుగుతున్నారు. ఈ విధానాన్ని రాష్ట్ర స్థాయిలో అమలు చేయడం వలన ప్రజలకు నాణ్యమైన శస్త్రచికిత్సా సేవలు అందుబాటులోకి వస్తాయి. గ్రామీణ మరియు దూర ప్రాంతాల్లో వైద్య సేవలు మెరుగుపడతాయి. ఆయుర్వేద పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యుల నైపుణ్యాలు పూర్తిగా ఉపయోగంలోకి వస్తాయి. ఆయుర్వేద వైద్య వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుంది. ఈ కీలక నిర్ణయానికి చొరవ తీసుకొని, ఆయుర్వేద వైద్యుల న్యాయమైన హక్కులను గుర్తించి, ప్రజారోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు తీసుకెళ్లిన గౌరవనీయులైన ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ కి ది మెడికల్ ప్రాక్టీషనర్స్అసోసియేషన్, ఉమ్మడి నంద్యాల కర్నూలు జిల్లా ఆంధ్రప్రదేశ్ తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అలీ భాష, యశోదర, మధుసూదన్ శర్మ, ఈశ్వర్, తానిషా, అమర్నాథ్, బాలకృష్ణ, చందన్ పాల్గొన్నారు.

## కుజుని విగ్రహం పెకలించిన దుండగులు..



**మహానంది, పల్లె వెలుగు :** మహానంది మండలం పుట్టుపల్లె గ్రామంలో తిరుమల తిరుపతి దేవ స్థానం, సమరసత సేవాసమితి ఆధ్వర్యంలో నిర్మించిన శివాలయంలో కుజుని విగ్రహాన్ని దుండ గులు పెకిలించిన సంఘటన చోటుచేసుకుంది. శనివారం ఆలయ అర్చకులు రామయ్య మాట్లా డుతూ.. ఈ శివాలయంలో ఉమామహేశ్వరస్వామి, ఉమాదేవి అమ్మవారితోపాటు ఆలయం ఆవ రణలో నవగ్రహ దేవతలను ప్రతిష్ఠించారని తెలిపారు. ఈనెల 25వ తేదీ అర్ధరాత్రి తర్వాత గుర్తు తెలియని దుండగులు నవగ్రహాల్లోని కుజుని విగ్రహాన్ని పెకిలించినట్లు గుర్తించామన్నారు. అదే విధంగా ప్రధాన ఆలయంలోని ఉమాదేవి విగ్రహాన్ని సైతం పెకిలించే ప్రయత్నించినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయని తెలిపారు. ఈ సంఘటనపై హిందుత్వ వాదులు ఖండించాలని, భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు పోలీస్ అధికారికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవాసమితి జిల్లా కన్వీనర్ సత్యం రెడ్డి, జిల్లా ధర్మప్రచారక్ శివప్రసాద్, ఖండ కన్వీనర్ చింతకుంట్ల శ్రీనివాసులు, గ్రామకన్వీనర్ రామచంద్రుడు, వెంకటస్వామి, శివరామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.





# హిందువులు ఐక్యమత్యంతో ఎదగాలి









**- గడపవరకే కులం గడప దాటితే మనమంతా హిందువులం**
**- ఘనంగా హిందూ ధర్మ సమ్మేళనం**
**- పెద్ద ఎత్తున హాజరైన హిందూలు**
**- హాజరైన జగద్గురు శ్రీమరి కొట్టూరు దేశకరు స్వామి,**
**- శ్రీ ఎం. బాల చంద్ర,**
**- మహిళ అతిథి శ్రీ హారిక మంజునాథ్ ధార్మిక ఉపన్యాసం,**
**- శ్రీ సురేంద్ర విభాగ ప్రచారక్**

**హొళగుంద పల్లె వెలుగు డిసెంబర్ 27**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాల ఉత్సవాలలో భాగంగా హిందువులందరూ ఏకమయ్యే దిశగా హొళగుంద మండలంలో హిందూ సమ్మేళనాన్ని శనివారం సాయంత్రం శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ఆవరణములో ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి పూజ్య శ్రీధరగడ్డే మఠం పీఠాధిపతి శ్రీ జగద్గురు శ్రీమరి కొట్టూరు దేశకరు స్వామి,బెంగళూరు ధార్మిక ఉపన్యాసకురాలు శ్రీ హారిక మంజునాథ్,తుముకూరు ఎం.బాలచంద్ర మోటివేషనల్ స్పీకర్,ఆర్ఎస్ఎస్ కర్నూలు జిల్లా విభాగ ప్రచారక్ సురేంద్ర మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత గొప్ప నాగరికత భారతదేశానిది అని అన్నారు. హిందూ బతికి ఉంటే ధర్మం బతికి ఉంటుంది ధర్మం బతికి ఉంటే భారతదేశం బతికి ఉంటుంది అదే భారతదేశంలో ఉన్న సనాతన హిందూ ధర్మం గొప్పతనం ప్రపంచానికే తెలిసిందన్నారు. అయితే ఇంత గొప్పదేశంలో పుట్టిన మనకు దేశ ఔనత్యం గురించి తెలియదన్నారు.ప్రపంచం బాగుండాలని, అన్ని దేశాలు బాగుండాలని, మన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. ప్రతి ఒక్క హిందువులు మహాభారతం, భగవద్గితను చదివి అహింసను వదలాలన్నారు. హిందువులను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారు అందుకనే మనమందరము కలిసి హిందువులు చేసే వ్యాపారాలలో ఎలాంటి భంగము కలగకుండా మన హిందువుల దగ్గరే వ్యాపారం చేయాలని ప్రతి వస్తువు హిందువు పెట్టిన దుకాణం నుండే మనము కొనగలిగితే మన హిందువులను హార్థికంగా ముందుకు తీసుకుని వెళ్లగలిగిన వాళ్ళమవుతామని అందరూ గుర్తించుకోగలరని తెలిపారు. ఈరోజు ఏ వ్యాపారాలు చూసినా హిందువులు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది అందుకు కారణం మనం మన హిందువులు దగ్గర ఏ వస్తువు గాని ఏ నిత్యవసర వస్తువులు కూడా కొనకపోవడమే మన మన హిందువులను మనమే ఆర్థికంగా దెబ్బతీస్తున్న మన సంగతి గుర్తుపెట్టుకోవాలని అన్నారు.ఆర్ఎస్ఎస్ ప్రారంభించినప్పటి నుంచి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ హిందూ సంఘటన కొరకు కృషి చేస్తున్నదని తెలిపారు.హిందువులందరూ కలిసికట్టుగా ఉండాలని రాబోవు తరాలకు మన సాంప్రదాయాలు అందించాలని తెలిపారు.గడప వరకే కులం గడప దాటితే మనమంతా హిందువులం ప్రతి ఒక్కరూ ఏ కులస్తులైన మనమంతా హిందువులమన్న సంగతి మర్చిపోవద్దని హారిక మంజునాథ్ ఉపన్యాసించారు. ప్రతి ఒక్క మహిళ నుదుటిపై తిలకం ధరించాలని కొంతమంది అయితే కనీసం నుదుటిపై బొట్టు కూడా పెట్టుకోలేని పరిస్థితి ఈరోజు మనం చూస్తున్నామని ప్రతి ఇంటిలో తల్లిదండ్రులు పిల్లలకు నుదుటిపై బొట్టు పెట్టుకునే సాంప్రదాయాన్ని నేర్పాలన్నారు. హిందూ ధర్మంలో హిందువుగా పుట్టి హిందూ దేవాలయానికి వెళ్లకపోతే ఇక హిందూ ధర్మాన్ని సంస్కృతిని మనమే పాటించకపోతే ఇంకా ఎవరు పాటించాలన్నారు.బెంగళూరు ధార్మిక ఉపన్యాసకురాలు శ్రీ హారిక మంజునాథ్ ను బాగోడి రేఖ ఘనంగా సన్మానించారు. బజరంగ్దళ్ బళ్లారి జిల్లా అధ్యక్షులు హేమనగౌడ, హిందూ సమ్మేళన సేవా సమితి సభ్యులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలను కప్పేసిన ప్రచార ఫ్లెక్సీలు

**పోలిటికల్ నేతల అత్యుత్సాహం.**

**ఇబ్బందులు పడుతున్న వాహనదారులు.**

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి: (పల్లె వెలుగు):** నాగర్ కర్నూల్ నియోజకవర్గం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ నేతలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. తమ ముఖ్య నేతల పర్యటనలు, పుట్టినరోజు సందర్భాల్లో వారిని ప్రసన్నం చేసుకునేందుకు ఊరూరా ప్రధాన రోడ్ల వెంట ఫ్లెక్సీలు పరిచి వాహనదారులు, ఇతరులకు ఆటంకం కలిగిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు రోడ్డు నిబంధనలను పాటించేలా పోలీసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు కూడా మూసివేస్తూ భారీ పొడవాటి ఫ్లెక్సీలను అడ్డుగా పెట్టుకున్నారు. తాము చేసే భూ కబ్జాలు, దౌర్జన్యాలు, ఇతర దందాలు మాసి పోతాయని కాబోలు ఆ నేతలను ప్రసన్నం చేసుకునేందుకు వారిని ఆకాశానికి ఎత్తుతూ ప్రసంగాలు వల్లిస్తూ భారీ కటౌట్లు ఏర్పాటు చేస్తున్నారు.తప్పులు కార్యకర్తలు చేసి బ్యానర్లు ఏర్పాటుతో నేతలకు రుద్దుతున్నారని వీటి ఫలితంగానే అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయని పోలీసులు పలు సందర్భాల్లో చెప్తున్నారు. ఒకవైపు నుంచి వెళుతున్న వాహనదారులకు అటువైపు నుంచి వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో నన్న ఆందోళన వాహనదారుల్లో వ్యక్తమవుతోంది. ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలంటే మున్సిపాలిటీ నుంచి తప్పనిసరిగా అనుమతి పొందాల్సి ఉంది కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే డివైడర్ కు ఆనుకొని ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినా ట్రాఫిక్ పోలీసులు, మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల వాహనదారులు మండిపడుతున్నారు.





## ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న పేదలను గుర్తించి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి

**ప్రభుత్వ భూములకు పట్టా పొంది 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రైతులందరి భూములను పట్టా భూములుగా గుర్తించాలి**

**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న డిమాండ్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

ఓర్వకల్లు మండలంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న కెవిపిఎస్ మండల కార్యదర్శి రామకృష్ణ సాగు మరియు ప్రభుత్వ భూములు పొంది 20 సంవత్సరాలు దాటిన రైతులతో సమావేశమయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26 వ తేదీ నుండి 31వ తేదీ వరకు చుక్కల భూములు మరియు నిషేధిత భూముల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ కార్యాలయాల్లో వినతులు స్వీకరిస్తున్న సందర్భంగా ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న రైతులు మరియు పట్టా పొంది 20 సంవత్సరాలు పూర్తి అయిన రైతుల వినతులు కూడా స్వీకరించి వారి సమస్యలను కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వంలోనే అనేక సంవత్సరాలుగా సాగు చేస్తున్న పేదలకు పట్టా పాస్ పుస్తకాల మంజూరు చేస్తామని అదేవిధంగా ప్రభుత్వ భూమిని పొంది 20 సంవత్సరాలు దాటిన రైతుల భూములను రెగ్యులర్ చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులందరూ సంతోషించారని కానీ మాటలకు మాత్రమే పరిమితమై సమస్య పరిష్కారం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తక్షణమే మండలంలో సాగు చేస్తున్న పేదలందరికీ పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని మరియు 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వ భూములను పట్టా పొందిన రైతుల భూములను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రవికుమార్ సాగు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 33 వ వార్డు లో కల్లూరు ఇందిరమ్మ కట్ట వద్ద ఘనంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం 33వ వార్డు ఇందిరమ్మ కట్ట వద్ద ఘనంగా వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక కార్పొరేటర్ నరసింహులు ఆధ్వర్యంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి నివాసం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించి మైనారిటీ సెల్ జిల్లా సెక్రటరీ ఎస్.ఏం భాషా ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి కాటసాని రాంభూపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆన్‌లైన్ ద్వారా అధిక మొత్తంలో రాబడి

### వరుస సెలవులు కావడంతో అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శిస్తున్న భక్తులు

### గతంలో ఎన్నడూ లేనంతగా భారీస్థాయిలో ఆన్‌లైన్ ద్వారా రాబడి

### భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేసిన దేవస్థానం



పల్లె వెలుగు శ్రీశైలం..

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవస్థానం ఆన్‌లైన్ విధానాన్ని విస్తృతంగా అమలు చేస్తోందని ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు మరియు కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ఈ ఆన్‌లైన్ ద్వారా భక్తులు శ్రీస్వామివారి స్పర్శదర్శనం, రూ. 300ల అతిశీఘ్రదర్శనం, రూ. 150/-ల శీఘ్రదర్శనంటికెట్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అదేవిధంగా మొత్తం 14 ఆర్జితసేవలకు సంబంధించిన సేవాటికెట్లు కూడా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు.

మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ 95523 00009 ద్వారా కూడా దర్శనం మరియు ఆర్జితసేవలు పొందే అవకాశం కల్పించబడిందన్నారు కాగా నిన్నటిరోజున ఆన్‌లైన్ ద్వారా దేవస్థానానికి రూ. 73,19,314.00లు రాబడిగా లభించింది. ఆన్‌లైన్ ద్వారా ఇంత భారీ మొత్తంలో దేవస్థానానికి రాబడిగా లభించడం ఇదే మొదటిసారి కావడం విశేషమని వారు పేర్కొన్నారు.నిన్నటి ఆన్‌లైన్ ద్వారా మొత్తం 12000 ట్రాన్సాక్షన్సు జరిగాయన్నారు. ఒకేరోజున ఇన్ని ట్రాన్సక్షన్స్ జరగడం ఇదే మొదటిసారి అన్నారు.దర్శనాలు, లడ్డుప్రసాదాలు, ఆర్జిత అభిషేకాలు, ఇతర ఆర్జితసేవలు, విరాళాలు, కేశఖండనం మొదలైనవాటి ద్వారా ఈ రాబడి లభిచిందన్నారు.అదేవిధంగా ఆఫ్‌లైన్ ద్వారా కూడా రూ. 73,75,511.00లు రాబడిగా రావడం జరిగిందన్నారు.

ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ద్వారా నిన్నటి రోజున మొత్తం రూ. 1,46,94,825.00లు రాబడిగా రావడం జరిగిందని వారు తెలియజేశారు.సాధారణ రోజులలో ఇంత అధికమొత్తంలో రికార్డుస్థాయిలో రాబడి రావడం జరిగిందన్నారు.కాగా భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం పలు ఏర్పాట్లు కూడా చేసిందని పేర్కొన్నారు.ప్రణాళికబద్ధంగా క్యూలైన్లు నిర్వహించడం జరిగిందన్నారు. దాదాపుగా దేవస్థానం సిబ్బందికంతా కూడా ప్రత్యేక విధులను కేటాయించామన్నారు.అదేవిధంగాక్యూకాంప్లెక్సు,దర్శనం క్యూలైన్లు,అన్నప్రసాదవితరణ మొదలైనచోట్ల శివసేవకుల స్వచ్ఛందసేవలను కూడా విస్తృతంగా వినియోగించుకోవడం జరిగిందని పేర్కొన్నారు.భక్తుల సౌకర్యార్థమై క్షేత్రపరిధిలో ఆన్‌లైన్ నమోదు సహాయ కేంద్రాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నందిగుడి దగ్గర, రథశాల వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విరాళాల సేకరణ కేంద్రం, క్యూలైన్ ప్రవేశద్వారం ఎదురుగా మరియు పాత విరాళాల కేంద్రం వద్ద ఈ సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు.దేవస్థానం కల్పిస్తున్న ఆన్‌లైన్ సేవలను భక్తులు విరివిగా వినియోగించుకోవాలని ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారివారు ఈ సందర్భంగా తెలియజేశారు.





# ఆధ్యాత్మిక గ్రంథాలయం ఏర్పాటు

పల్లె వెలుగు శ్రీశైలం

శ్రీశైల దేవస్థానంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక గ్రంథాలయాన్ని దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు, ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు ప్రారంభించారు.

మల్లికార్జునసదన్‌లోని హాల్ నందు ఈ ఆధ్యాత్మిక గ్రంథాలయం ఏర్పాటు చేయబడింది.ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు మాట్లాడుతూ హిందూ ధర్మప్రచారంలో భాగంగా ఈ ఆధ్యాత్మికగ్రంథాలయం ఏర్పాటు చేయబడిందన్నారు. గ్రంథాలయంలో పురాణాలు, ఇతిహాసాలు, భక్తిసాహిత్యం మొదలైన గ్రంథాలను భక్తులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.ఇంకా వారు మాట్లాడుతూ ప్రస్తుతం గంగాధర మండపం వద్ద గల తిరుపతి సత్రం పాత భవనాన్ని తొలగించి ఆ ప్రదేశంలో ఆధ్యాత్మిక గ్రంథాలయం, మ్యూజియం, గదులను నిర్మించనున్నట్లు తెలియజేశారు.

అనంతరం కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు మాట్లాడుతూ భక్తులలో భక్తిభావాలను మరింతగా పెంపొందించి వారిలో ఆధ్యాత్మిక చింతను కలిగించేందుకు ఈ గ్రంథాలయం ఎంతగానో తోడ్పడుతుందన్నారు. దశలవారిగా గ్రంథాలయాన్ని విస్తరించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం వారి నుంచి సుమారు 1000కి పైగా గ్రంథాలను పొంది పాఠకులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అదేవిధంగా సుమారు 1400లకు పైగా ఇతర ఆధ్యాత్మిక గ్రంథాలను కూడా గ్రంథాలయంలో అందుబాటులో ఉంచామన్నారు. దాదాపుగా 2,400 పైగా ఆధ్యాత్మిక పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అలాగే పలువురు ఆధ్యాత్మిక రచయితలు మరియు ఇతర సంస్థల నుంచి ఆధ్యాత్మిక మరిన్ని ఆధ్యాత్మిక గ్రంథాలను పొందేందుకు చర్యలను తీసుకుంటున్నామన్నారు.

ఈ గ్రంథాలయంలో దినపత్రికలను, పలు ఆధ్యాత్మిక మాసపత్రికలను కూడా అందుబాటులో ఉంచడం జరుగుతోందన్నారు.

స్థానికులు, భక్తులు ఈ గ్రంథాలయ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి కోరారు.

కాగా ఈ సందర్భంగా శ్రీశైలక్షేత్రంపై దేవస్థానం ఇటీవల ప్రచురించిన కాఫీటేబుల్ బుక్కును కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు ధర్మకర్తల మండలి సభ్యులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.







# డీజేలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 (పల్లె వెలుగు):

కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా డీజేలను ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ విష్ణువర్ధన్ రెడ్డి డీజే నిర్వహకులను హెచ్చరించారు. శనివారం వెల్దండ పోలీస్ స్టేషన్ లో వంగూరు, చారకొండ, వెల్దండ మండలాల్లోని డీజే నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 31, జనవరి 01వ తేదీల్లో డీజే ఏర్పాటుకు ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమించి , శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సై లు కురుమూర్తి, వీరబాబు, మహేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లాను తక్షణమే ప్రకటించాలి

## రాయలసీమ ప్రజాసంఘాల ఐక్యవేదిక ,,,,,

గోనెగండ్ల పల్లె వెలుగు డిసెంబర్ 27

కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలంలో ఆదోని జిల్లాగా తక్షణమే ప్రకటించాలని రాయలసీమ ప్రజా సంఘాల ఐక్యవేదిక మరియు బహుజన సేన సమితి రాయలసీమ విద్యావంతుల వేదిక మరియు మాల మహానాడు ఆధ్వర్యంలో గోనెగండ్ల వైఎస్ఆర్ సర్కిల్ కూడలి నుండి సుమారుగా 100 మంది మహా ధర్నా రూపంలో ఎమ్మార్వో ఆఫీస్ వరకు బయలుదేరి ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణంలో సీనియర్ అసిస్టెంట్ కి ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని లెటర్ హెడ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు నాగన్న, గడ్డం నాగేంద్ర, భాస్కర్ రెడ్డి, రత్నం యేసేపు, , నరసప్ప మాట్లాడుతూ, పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే తక్షణమే ఆదోని జిల్లాను ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు,మరియు విద్యా వైద్యము అందుబాటులోకి వస్తుంది కేంద్ర రాష్ట్ర సంస్థలు పారిశ్రామికంగా అభివృద్ధి అవుతుంది దీనివల్ల నిరుద్యోగిత తగ్గుతుంది, గుండ్రేవుల ఆర్డీఎస్ వేదవతి ప్రాజెక్టులకు నిధులను సమకూర్చాల్సిన బాధ్యత ఇప్పుడున్న ప్రభుత్వాలది, మరి ఆదోని జిల్లా ఏర్పడితే ఈ ప్రాజెక్టులన్నింటికీ కూడా కేంద్ర రాష్ట్రాల గ్రాంట్లు ద్వారా అభివృద్ధి నేర్చుకుంటుంది కాబట్టి తక్షణమే ఆదోని జిల్లా అని ప్రకటించాలి. ఎల్ఎల్సి ఆయకట్టు కు ఫిబ్రవరి చివరిదాకా సాగునీరు అందించాలని కూడా డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు జిల్లాకు మా ప్రజా సంఘాలు ఎప్పటికీ కూడా వ్యతిరేకం కాదని కానీ ఆదోనికి ఒక చరిత్ర ఉంది గిరిజన గా ఎప్పుడూ దీన్ని గుర్తించారు కాబట్టి మెజార్టీ పీపుల్ అందరూ కూడా ఆదోని జిల్లా చేయాలని ఉంది. కాబట్టి ప్రజల అభిప్రాయం మీదకు ఆదోని జిల్లా చేయాలని వారు తెలియజేశారు. మంత్రాలయంలో ఏర్పాటు రైల్వే జంక్షన్,, ఎమ్మిగనూరులో టెక్స్టైల్ పార్క్స్, పత్తికొండను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ఆలూరు అక్షరాస్యతను పెంచి, వలసలను నివారించాలని వారి డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఎల్ఎల్సి ఆయకట్టు రైతులు వివిధ ప్రజా సంఘాలు పాల్గొన్నాయి,







## బొల్లు సిద్దయ్య తొలి వర్ధంతి సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు బట్టల పంపిణీ

**పోరుమామిళ్ల, డిసెంబర్ 27 ( పల్లె వెలుగు)**

పోరుమామిళ్ల పట్టణం కొత్త వీధిలో నివసించిన కీర్తిశేషులు బొల్లు సిద్దయ్య తొలి వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయుడిగా, బ్రహ్మంగారిమఠం బలిజ కాపు తెలగ అన్నదానం సెక్రటరీగా అలుపెరగని సేవలు అందించిన బొల్లు సిద్దయ్య స్మృతిలో, వారి కుమారుడు బొల్లు రామమోహన్ (రచయిత) ఆధ్వర్యంలో పోరుమామిళ్ల గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ మాట్లాడుతూ బొల్లు సిద్దయ్య నిగర్వి గా జీవిస్తూ ఉపాధ్యాయుడిగా, అన్నదాన సేవలో ఎనలేని కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమని పలువురు వక్తలు తెలిపారు.

అనంతరం అందరూ బొల్లు సిద్దయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చెట్టెం ప్రతాప్, అధికారి రాజా, గడ్డం వెంకటేశ్వర్లు, పసుపులేటి బాలయ్య, శ్రీకాంత్, బొల్లు వెంకటసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి, పారిశుద్ధ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

## వాళ్లిద్దరి నుంచి నాకు ప్రాణహాని ఉంది: ఎస్పీకి ఫిర్యాదు చేసిన దువ్వాడ శ్రీనివాస్

ధర్మాన సోదరుల నుంచి తనకు ప్రాణహాని ఉందన్న దువ్వాడ శ్రీనివాస్



### శ్రీకాకుళం ఎస్పీ మహేశ్వరరెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు

మాజీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తనకు ప్రాణహాని ఉందంటూ మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణ దాస్‌లపై సంచలన ఆరోపణలు చేశారు. తనకు ఏమైనా జరిగితే అందుకు ధర్మాన సోదరులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తూ శనివారం శ్రీకాకుళం జిల్లా ఎస్పీ మహేశ్వరరెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.దివ్వెల మాధురితో కలిసి జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన దువ్వాడ శ్రీనివాస్, ఎస్పీని నేరుగా కలిసి ఫిర్యాదు చేశారు. ఇటీవల తనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్‌కు వ్యతిరేకంగా మాట్లాడటంతో పాటు వారి అంతర్గత విషయాలను బయటపెడుతున్నందుకే తనపై కక్షగట్టారని ఆరోపించారు.గత కొద్ది రోజులుగా ధర్మాన సోదరులను లక్ష్యంగా చేసుకుని దువ్వాడ సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. తనపై హత్యాప్రయత్నం జరుగుతోందని, భౌతికంగా దాడి చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన నేరుగా ఎస్పీకి ఫిర్యాదు చేయడం జిల్లా రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. తనకు తగిన రక్షణ కల్పించి, బెదిరింపులకు

## 2026లో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవులు ఇవే!

2026 సంవత్సరానికి తెలుగు రాష్ట్రాల బ్యాంక్ సెలవుల జాబితా విడుదల
ప్రాంతీయ పండుగల కారణంగా ఏపీ, తెలంగాణ సెలవుల్లో స్వల్ప తేడాలు
జాతీయ సెలవులతో పాటు పండుగలకు కూడా బ్యాంకులకు హాలిడేస్

ప్రతి నెలా రెండో, నాలుగో శనివారాలు, ఆదివారాలు అదనపు సెలవులు
ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు యథావిధిగా అందుబాటులో ఉంటాయి

ఆర్బీఐ 2026 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని బ్యాంకులకు వర్తించే సెలవుల జాబితాను అధికారికంగా విడుదల చేసింది. బ్యాంకు లావాదేవీలు జరిపే కస్టమర్లు ఈ సెలవులను దృష్టిలో ఉంచుకుని తమ పనులను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచించింది. జాతీయ సెలవులతో పాటు, ప్రాంతీయ పండుగల కారణంగా కొన్ని సెలవు దినాల్లో రెండు రాష్ట్రాల మధ్య స్వల్ప తేడాలు ఉన్నాయి.

ప్రతి నెలా రెండో, నాలుగో శనివారాలు, అన్ని ఆదివారాలు బ్యాంకులకు సాధారణ సెలవులు కాగా, వాటికి అదనంగా ఈ పండుగ సెలవులు వర్తిస్తాయి. ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ సేవలు మాత్రం సెలవు రోజుల్లోనూ నిరంతరాయంగా అందుబాటులో ఉంటాయి. 2026లో దీపావళి నవంబర్ 8న ఆదివారం రావడం గమనార్హం.

తెలుగు రాష్ట్రాల్లో 2026 బ్యాంక్ సెలవుల




పూర్తి జాబితా:

లి జనవరి 15: మకర సంక్రాంతి
లి జనవరి 26: గణతంత్ర దినోత్సవం

లి మార్చి 3: హోలీ
లి మార్చి 19: ఉగాది
లి మార్చి 20: రంజాన్ (ఆంధ్రప్రదేశ్)
లి మార్చి 21: రంజాన్ (తెలంగాణ)
లి మార్చి 27: శ్రీరామ నవమి

లి ఏప్రిల్ 1: వార్షిక ఖాతాల ముగింపు
లి ఏప్రిల్ 3: గుడ్ ఫ్రైడే
లి ఏప్రిల్ 14: డా. బీఆర్ అంబేద్కర్ జయంతి

లి మే 1: మే డే
లి మే 27: బక్రీద్

లి జూన్ 25: మొహర్రం (ఆంధ్రప్రదేశ్)
లి జూన్ 26: మొహర్రం (తెలంగాణ)

లి జులై నెలలో ప్రత్యేక సెలవులు లేవు

లి ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం
లి ఆగస్టు 25: మిలాద్ ఉన్ నబీ (ఆంధ్రప్రదేశ్)
లి ఆగస్టు 26: మిలాద్ ఉన్ నబీ (తెలంగాణ)

లి సెప్టెంబర్ 4: శ్రీకృష్ణ జన్మాష్టమి
లి సెప్టెంబర్ 14: వినాయక చవితి

లి అక్టోబర్ 2: మహాత్మా గాంధీ జయంతి
లి అక్టోబర్ 20: విజయదశమి

లి నవంబర్ 24: గురునానక్ జయంతి (తెలంగాణలో మాత్రమే)

లి డిసెంబర్ 25: క్రిస్మస్

## ‘రప్పా రప్పా నరుకుతాం’ అంటే.. రఫ్ఫాడిస్తాం:

### వైసీపీ శ్రేణులకు అనిత వార్నింగ్



రాజకీయ ముసుగులో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్మాదపు చర్యలుకు దిగుతున్నారంటూ రాష్ట్ర హోం మంత్రి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పుట్టినరోజు వేడుకల పేరుతో సమాజంలో హానికరమైన సంప్రదాయాలను ప్రోత్సహించడం గర్హనీయమని ఆమె పేర్కొన్నారు. వైసీపీ అధినేత జగన్ పుట్టినరోజు వేళ కార్యకర్తలు జగన్ ఫ్లెక్సీ వద్ద మేకను బలివ్వడంపై ఆమె మండిపడ్డారు.నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సాధారణంగా పుట్టినరోజు అంటే అన్నదానం చేయడం, రోగులకు పళ్ళు, రొట్టెలు పంచడం, రక్తదానం చేయడం లేదా గుడిలో పూజలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు చేస్తారు. కానీ వైసీపీ నాయకులు దీనికి భిన్నంగా రౌడీయిజానికి బలాన్ని ఇచ్చేలా ప్రవర్తిస్తున్నారు. కేక్ కట్ చేయడానికి చిన్న ప్లాస్టిక్ కత్తి వాడటం మన సంప్రదాయం. కానీ వైసీపీ శ్రేణులు కొడవళ్ళు, వేటకొడవళ్ళు, పెద్ద పెద్ద కత్తులతో కేక్ కట్ చేస్తూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని మండిపడ్డారు. “రప్పా రప్పామని నరుకుతాం.. 2029లో ఇదే రిపీట్ అవుతుంది” అంటూ నినాదాలు చేయడం వారి నేరపూరిత ఆలోచనలకు అద్దం పడుతోందని అన్నారు. వేడుకల పేరుతో ఇష్టానుసారంగా టపాసులు కాల్చుతుంటే, ఇబ్బంది కలిగి పక్కకు వెళ్లమని కోరిన ఒక గర్భిణీ స్త్రీని కడుపుపై కాలితో తన్నడం వారి ఉన్మాదానికి పరాకాష్ఠ అని దుయ్యబట్టారు. కళ్యాణదుర్గం, ఉరవకొండ, సింగనమల, రాప్తాడు, కుప్పం వంటి 10కి పైగా నియోజకవర్గాల్లో ఒకే రోజు, ఒకే తరహాలో జంతు బలులు, రక్తాభిషేకాలు జరిగాయంటే.. ఇది జగన్ ఆదేశాల మేరకు జరిగిన వ్యవస్థీకృత నేరమేనని స్పష్టమవుతోందని ఆరోపించారు. మాజీ మంత్రులు పక్కనే ఉండి ప్రోత్సహిస్తుంటే, కార్యకర్తలు మేకల తలలు నరికి సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు.

రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా వైసీపీ నేతలు రోజురోజుకు మరింత దిగజారుతున్నారని విమర్శించారు. టీనేజ్ పిల్లలను రెచ్చగొట్టి, సైకోలు, ఉన్మాదుల్లా మార్చే ప్రయత్నం జరుగుతోందని, ఇది చాలా ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు. కనీసం పిల్లల తల్లిదండ్రులైనా తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని సూచించారు.వైసీపీ శ్రేణులు ఎలాంటి తప్పులు చేసినా ఆ పార్టీ నాయకుడు జగన్ నోరు తెరిచి వాటిని ఖండించడం లేదని అనిత తీవ్రంగా తప్పుబట్టారు. ఆస్తి కోసం సొంత తల్లి, చెల్లెలిపై కేసులు పెట్టిన వ్యక్తి మీ పిల్లలను రక్షిస్తాడా? అని ప్రశ్నించారు. తమ పార్టీ నేతల తప్పులను తప్పుగా చెప్పే నైతిక ధైర్యం జగన్‌కు లేదా? అని నిలదీశారు. రాష్ట్ర శాంతి భద్రతలకు భంగం కలిగించే ఇలాంటి చర్యలను ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు.“ఇక్కడ అధికారంలో ఉన్నది చంద్రబాబు గారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. రోడ్ల మీద కత్తులు, కొడవళ్లు పట్టుకుని “రప్పా రప్పా నరుకుతాం” అని తిరిగే ఉన్మాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం. ఫ్లెక్సీలపై రక్తాభిషేకాలు చేసిన ప్రతి ఒక్కరి జాతకం మా దగ్గర ఉంది. గతంలోలాగా ముసుగులేసి దాచడం కాదు.. ప్రతి నేరస్థుడిని రోడ్డు మీద నిలబెట్టి ప్రజలకు చూపిస్తాం.రౌడీయిజం చేస్తామంటే మా డిపార్ట్మెంట్ సిద్ధంగా ఉంది. ఇప్పటికే రౌడీ షీటర్లను రోడ్ల మీద నడిపిస్తున్నాం. పరిస్థితి విషమిస్తే, అరాచక శక్తులను రాష్ట్ర బహిష్కరణ చేయడానికి కూడా వెనుకాడం. ముఖ్యమంత్రి గారి ఆదేశాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. మీ బిడ్డలకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని మేము ‘స్కిల్ డెవలప్మెంట్’ సెంటర్లు పెడుతుంటే, జగన్ వారి చేతికి కత్తులు ఇస్తున్నారు. రప్పా రప్పా అని గీత దాటితే కటకటాలు తప్పవు” అని హెచ్చరించారు.

# ఆరోగ్యం



## వేడి నీళ్లతో స్నానం చేస్తున్నారా?

### 99-శాతం మందికి తెలియని అతిపెద్ద రహస్యం..శృంగార జీవితం

చాలామందికి ప్రతిరోజూ వేడి నీళ్లతో స్నానం చేసే అలవాటు ఉంటుంది. ముఖ్యంగా చలికాలంలో పొగలు కక్కే నీళ్లతో స్నానం చేస్తుంటారు. మరికొందరు గడ్డకట్టే చలిలో అయినా చన్నీళ్లతోనే స్నానం చేస్తుంటారు. అయితే వేడినీళ్లతో స్నానం చేయడం వల్ల సంతాన సమస్యలు వచ్చే అవకశాముందట. మహిళలకు పిల్లలు పుట్టకపోవడానికి హార్మోన్ల అసమతుల్యత, గర్భాశయ సంబంధ సమస్యలు వంటి ఎన్నో కారణాలు ఉండవచ్చు. కానీ పురుషులకు మాత్రం వీర్యకణాల నాణ్యత,పరిమాణం అనేవి మాత్రమే ప్రధాన సమస్యలుగా ఉంటాయి. వేడి నీళ్లతో స్నానం చేయడం వల్ల పురుషులకు సంతానోత్పత్తిపై ప్రభావం చూపుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

తగిన ఉష్ణోగ్రతలో స్నానం శరీరానికి శ్రేయస్కరం. కానీ ఎక్కువ వేడి నీటితో స్నానం ఆరోగ్యానికి ప్రతికూలంగా మారవచ్చు. చర్మ సమస్యలు, రక్తపోటు సమస్యలు వంటి ఆరోగ్య సమస్యలను ఇది ప్రేరేపించవచ్చు. అధిక ఉష్ణోగ్రతలు శుక్ర కణాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. వృషణాలు శరీరంలోని మిగతా భాగాల కంటే కొద్దిగా చల్లగా ఉంటాయి. అధిక ఉష్ణోగ్రతలు వృషణాలను ప్రభావితం చేయడం వల్ల శుక్ర కణాల ఉత్పత్తి, నాణ్యత తగ్గే అవకాశం ఉంటుది. అధిక ఉష్ణోగ్రతలు శరీరంలోని హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీయవచ్చు. హార్మోన్ల అసమతుల్యత సంతానోత్పత్తి సమస్యలకు దారితీయవచ్చు. అధిక ఉష్ణోగ్రతలు రోగ నిరోధక శక్తిని బలహీనపరిచే అవకాశం ఉంది. బలహీనమైన రోగ నిరోధక శక్తి సంతానోత్పత్తికి అవసరమైన అనేక శరీర ప్రక్రియలను ప్రభావితం చేస్తుంది. అయితే ఈ ప్రభావాలు వ్యక్తి నుండి వ్యక్తికి మారుతూ ఉంటాయి, అనేక ఇతర కారకాలపై ఆధారపడి ఉంటాయి. నిపుణుల సూచనల గోరు వెచ్చని నీటితో స్నానం చేయడం ఆరోగ్యానికి మంచిది. అధికంగా వేడి నీరు వాడకూడదు. వేడి నీటితో స్నానం చేసేటప్పుడు వృషణాలపై నేరుగా వేడి నీరు పడకుండా జాగ్రత్త తీసుకోవాలి. వృషణాలను అధిక ఉష్ణోగ్రతల నుండి రక్షించడం చాలా ముఖ్యం. వేడి నీళ్లతో స్నానం చేయడం వల్ల సంతానోత్పత్తిపై నేరుగా ప్రభావం పడుతుందనే శాస్త్రీయ ఆధారాలు లేవు. అయితే అధిక ఉష్ణోగ్రతలు శరీరానికి కొన్ని ప్రభావాలను చూపుతాయి. అందుకే గోరు వెచ్చని నీటితో స్నానం చేయడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

---

## షీర్ కుర్మా ఇలా చేసుకోండి

తెలుగు వంటలు



సాధారణంగా రంజాన్ లేదా ఈద్ సమయంలో ఎక్కువగా షీర్ కుర్మా చేస్తుంటారు. ఈ పండుగల సమయంలో అందరి ముస్లింల ఇళ్లల్లో మాత్రమే కాకుండా రెస్టారెంట్స్ లో కూడా స్పెషల్ గా దీన్ని తయారుచేసి వడ్డిస్తారు. ఈ షీర్ కుర్మా నోట్లో పెట్టుకుంటే అలా జారిపోతుంది. దీని టేస్ట్ మరేఇతర పాయసానికి రాదంటే ఆశ్చర్యం లేదు. కొంతమంది అయితే షీర్ కుర్మా తినడానికే పుట్టాం అని కూడా సరదాగా అంటుంటారు. అయితే ఈ షీర్ కుర్మాని ఇంట్లోనే చాలా టేస్టీగా ఎలా చేసుకోవాలి,దీనిని చేయడానికి ఏమేం పదార్థాలు కావాలో ఇక్కడ చూడండి.

**షీర్ కుర్మా తయారీకి కావాల్సిన పదార్థాలు** -పాలు 1 లీటర్ -ఎండు ద్రాక్షలు 7 -బాదంపప్పు 10 -జీడిపప్పు 10 -పిస్తా పప్పులు 15 -నెయ్యి 6 టేబుల్ స్పూన్లు -చిరోంజి పప్పు 2 టేబుల్ స్పూన్లు -పంచదార 250 గ్రాములు -కండెన్స్ మిల్క్ 300 ఎంఎల్

**షీర్ కుర్మా తయారీ విధానం** -ముందుగా విడి విడిగా ఎండుద్రాక్ష, జీడిపప్పు, బాదంపప్పు, పిస్తా పప్పుని రాత్రంతా నానబెట్టుకోండి. -తర్వాత నానబెట్టిన ఎండు ఖర్జూరంలోని గింజలు తీసేసి పొడవుగా ఖర్జూరాన్ని చీరుకోవాలి. జీడిపప్పుని చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. బాదంపప్పు చెక్కు తీసేసి సన్నగా తరుగుకోవాలి. పిస్తా పప్పులను కూడా చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. -ఇప్పుడు పాన్ లో 3 టేబుల్ స్పూన్ల నెయ్యి వేడి చేసి అందులో కట్ చేసిన ఈ ముక్కలన్నింటిని వేసేయండి. ఇందులోనే చిరోంజి పప్పు కూడా వేసి బాగా వేపి పక్కనపెట్టుకోండి. -ఇప్పుడు పాన్ లో మరో 3 కప్పుల నెయ్యి వేడి చేసి అందులో 1కప్పు సేవియా వేసి గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చే దాకా వేయించి పక్కనపెట్టుకోండి -తర్వాత అడుగు మందంగా ఉండే గిన్నెలో 1 లీటర్ పాలు మరిగించుకోవాలి. -పాలు కొంచెం మరిగాక అందులో 300 ఎమ్ఎల్ కండెన్స్ మిల్క్ లేదా పావు కేజీ పంచదార వేసి కలపండి. తర్వాత ఇందులోనే ఎండుద్రాక్ష వేసి బాగా కలపండి. -5 నిమిషాల పాటు మరిగిన తర్వాత అందులో ఫ్రై చేసి ఉంచుకున్న జీడిపప్పు, బాదం,పిస్తా,చిరోంజి పప్పులను వేసి మొత్తం బాగా కలపాలి. -తర్వాత ఇందులోనే ఫ్రై చేసిన సేవియా, అర టీస్పూన్ ఏలకల పొడి వేసి కలపండి. తక్కువ మంట మీద 12 నిమిషాల పాటు ఉడికించుకోవాలి. ఒక పొంగు రాగానే దించేయండి. అంతే షీర్ కుర్మా రెడీ.

---

## బరువు తగ్గాలంటే ఇది తినాల్సిందే..

### జిందగీలో మర్చిపోలేని టేస్ట్,ఇలా చేసుకోండి



జొన్నరవ్వతో చేసిన ఉప్మా ఎప్పుడైనా తిన్నారా? ఇది ఆరోగ్యానికి మంచిది మాత్రమే కాకుండా బరువు తగ్గడంలో కూడా చాలా సహాయపడుతుంది. దీని టేస్ట్ మాత్రం అమృతంతో సమానమే అని చెప్పవచ్చు. అంత రుచికరంగా ఉంటుంది. హెల్తీ బ్రేక్ ఫాస్ట్, వెయిట్ లాస్ రెసిపి అయిన జొన్న రవ్వ ఉప్మా ఎలా చేసుకోవాలి,దీని తయారీకి కావాల్సిన పదార్థాలు ఏంటో ఇక్కడ చూడండి.

జొన్న రవ్వ ఉప్మా తయారీకి కావాల్సిన పదార్థాలు -జొన్న రవ్వ -నెయ్యి -జీడిపప్పు -పోపు దినుసులు -ఉల్లిపాయ -పచ్చిమిర్చి -క్యారెట్ -కొత్తిమీర -కరివేపాకు

జొన్న రవ్వ ఉప్మా తయారీ విధానం -ముందుగా 1 కప్పు జొన్నరవ్వను శుభ్రంగా కడిన తర్వాత అందులో నీళ్లు పోసి 1 గంటపాటు నానబెట్టుకోవాలి.

తర్వాత స్టవ్ మీద కడాయి పెట్టి అందులో 1 టేబుల్ స్పూన్ నెయ్యి వేసి వేడయ్యాక అందులో 1 టేబుల్ స్పూన్ జీడిపప్పు వేసి దోరగా వేయించి పక్కనపెట్టుకోండి. అదే పాన్ లోని నెయ్యిలో పోపు దినుసులు, రెండు ఉల్లిపాయల ముక్కలు, రెండు పచ్చిమిర్చి ముక్కలు, సన్నగా కట్ చేసుకున్న కొంచెం క్యారెట్, కొన్ని పచ్చి బఠాణీలు, కరివేపాకు వేసి వేయించుకోవాలి. -తర్వాత అందులో 3 కప్పుల నీళ్లు, రుచికి సరిపడా ఉప్పు వేసి ఉడికించుకోండి. -నీళ్లు బాగా మరిగిన తర్వాత అందులో నానబెట్టిన జొన్నరవ్వను వేసి కలుపుకోండి. -తర్వాత మూత పెట్టి లో ఫ్లేమ్ మీద మధ్య మధ్యలో కలుపుతూ 10-15 నిమిషాలు ఉడికించుకోండి. -తర్వాత అందులో ముందుగా ఫ్రై చేసుకున్న జీడిపప్పు, కొంచెం కొత్తిమీర తరుగు వేసి కలుపుకోండి. అంతే వేడి వేడి జొన్నరవ్వ ఉప్మా రెడీ.

---

## మన పూర్వికులు చేపల పులుసు

మన పూర్వికులు గతంలో చాలా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకునేవారు. వారు వండుకునే విధానం కూడా చాలా సహజసిద్ధంగా ఉండేది. ఎంచుకునే పదార్థాలు కూడా ఎలాంటి రసాయనాలు లేకుండా పండించినవి ఉండేవి. గతంలో చేపలు తినాలంటే చెరువులో ప్రత్యేకంగా పట్టుకొని వచ్చి తినేవారు. ఆ చేపలు కూడా సహజసిద్ధంగా బతికినవే ఉండేవి. అందుకే వాటిని తినడం వల్ల వారికి ఎన్నో రేట్ల శక్తి వచ్చేది. కరోనా లాంటి మరమ్మత్తులను సైతం తట్టుకొని నిలబడ్డారంటే వారు అలాంటి ఆరోగ్యకరమైన ఆహరం తినడమే కారణం. అయితే పూర్వికులు ప్రత్యేకంగా చేసుకునే ఆహార పదార్థాలలో చేపల పులుసు కూడా ఒకటి. ఎలాంటి మసాలాలు లేకుండా దీనిని తయారుచేసుకునేవారు. అసలు పూర్వీకుల పద్ధతిలో చేపల పులుసు ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.




పూర్వీకుల చేపల పులుసు తయారీకి కావాల్సిన పదార్థాలు స్థానికంగా పట్టుకున్న చేపలు ఆవ నూనె పసుపు కారం ఉల్లిపాయలు టమోటా చింతపండు కరివేపాకులు తయారీ విధానం ముందుగా సహజంగా పెరిగిన చేపలను చెరువుల నుంచి పట్టుకొచ్చేవారు. వాటిని శుభ్రంగా కట్ చేసుకొని ఎలాంటి మురికి లేకుండా బాగా కడుక్కునే వారు. ఆ తరువాత ఒక సైజులో ముక్కలను కోసుకునేవారు. ఆ తరువాత ఒక బండపైన.. కొన్ని పండు మిర్చి, ఒక పసుపు కొమ్ము, ఉల్లిపాయ, టొమాటో, కరివేపాకులు వేసుకొని అన్నీ బాగా కలిసే విధంగా మెత్తగా రుబ్బుకునేవారు. అలా రుబ్బుకున్న మసాలాను ఒక పాత్రలో తీసుకొని పక్కన పెట్టుకునేవారు. ఆ తరువాత కట్టెల పొయ్యి మీద ఒక మట్టి పాత్ర పెట్టుకొని.. అందులో ఆవ నూనె వేసుకునే వారు. ఆ తరువాత అందులో చేప ముక్కలను వేసుకొని వేయించుకునేవారు. అనంతరం దానిపై మసాలా పేస్ట్ వేసుకునేవారు. అనంతరం పులుపు కోసం చింతపండు జ్యూస్ వేసుకొని, చేపల ఉడకడానికి తగిన నీళ్లు పోసుకొని ఉడికించుకునే వారు. ఆ తరువాత గరిట లేకుండానే పులుసును కలుపుతూ ఉండేవారు. చివరికి రుచికి సరిపడా ఉప్పు వేసుకొని పులుసును దించుకునేవారు. నిజం చెప్పాలంటే ఇప్పటికీ మనలో చాలా మంది నానమ్మలు, అమ్మమ్మలు ఈ మాదిరిగానే చేపలు పులుసు చేస్తున్నారు. చాలా మందికి ఇలాంటి చేపల పులుసు తిన్న అనుభవం కూడా ఉండే ఉంటుంది. ఒకవేళ ఉంటే.. ఇప్పుడే మీ ఫ్రెండ్స్‌కు కూడా షేర్ చేయండి.

---



## కర్డ్ రైస్ ఈ పద్ధతిలో చేసుకుంటే బాడీలో వేడి మొత్తం దిగిపోతుంది

సాధారణంగా మనలో చాలామంది హోటల్స్ లేదా రెస్టారెంట్స్ కి వెళ్లినప్పుడు అక్కడ కర్డ్ రైస్ లేదా పెరుగు అన్నం తినడానికి ఇష్టపడతారు కానీ ఇంట్లో ఉన్నప్పుడు మాత్రం దానివైపే చూడరు. దీనికి కారణం టేస్ట్ మాత్రమే కాదు అది కనిపించే విధానం కూడా. రెస్టారెంట్ లో అందించే పెరుగు అన్నంలో దానిమ్మ గింజలు, జీడిపప్పు మీద ఉండి చూస్తేనే నోరూరిపోతుంది. అయితే ఇలాంటి పెరుగన్నమే ఇంట్లో చేసుకోవాలంటే కొన్ని టిప్స్ పాటిస్తే సరిపోతుంది. రెస్టారెంట్ స్టైల్ పెరుగన్నం ఇంట్లోనే చాలా ఈజీగా తయారుచేసుకోడం ఎలా, దీని తయారీకి కావాల్సిన పదార్థాలు ఏంటో ఇక్కడ చూడండి. రెస్టారెంట్ స్టైల్ పెరుగు అన్నం తయారీకి కావాల్సిన పదార్థాలు -నీళ్లు- 300 ఎంఎల్ -పాలు- 125 ఎంఎల్ -పెరుగు- 300 ఎంఎల్ -అల్లంపచ్చిమిర్చి తరుము- 1 టీస్పూన్ -ఆవాలు -జీలకర్ర -ఇంగువ -ఆయిల్ -కరివేపాకు -కొత్తిమీర -జీడిపప్పు -దానిమ్మ గింజలు -ఫ్రెష్ క్రీమ్ రెస్టారెంట్ స్టైల్ పెరుగు అన్నం తయారీ విధానం -ముందుగా అరకప్పు బియ్యాన్ని గంటసేపు నానబెట్టండి. -తర్వాత స్టవ్ మీద కుక్కర్ పెట్టి అందులో నానబెట్టిన బియ్యం, వాటర్, పాలు పోసి అన్నాన్ని మెత్తగా ఉడికించుకోవాలి. అన్నం పూర్తిగా ఉడికి చల్లారిపోయిన తర్వాత గరిటతో కచ్చాపచ్చాగా చిదుముకోవాలి. -ఇప్పుడు అందులో రుచికి సరిపడా ఉప్పు,పెరుగు, ఫ్రెష్ క్రీమ్, అల్లం పచ్చిమిర్చి తరుము వేసి బాగా కలిపి ఫ్రిడ్జ్ లో పెట్టేయండి. -తినబోయే ముందు స్టవ్ మీద పాన్ లో ఎండుమిర్చి, ఆవాలు,జీలకర్ర,ఇంగువ, కరివేపాకు వేసి వేపుకోండి. -ఈ తాలింపుని కలిపి పెట్టిన పెరుగు అన్నంలో వేసి కలపండి. -ఇప్పుడు పాన్ లో నెయ్యిలో 1 టీస్పూన్ జీడిపప్పుని దోరగా వేయించుకొని దానిని కూడా పెరుగు అన్నంలో వేసి కలపండి. ఇందులోనే దానిమ్మ గింజలు, కొత్తిమీర తరుగు వేసి కలిపితే రెస్టారెంట్ స్టైల్ కర్డ్ రైస్ రెడీ.





# రుక్కు గ్లోబల్ ఛాన్స్.. ఫ్యాన్స్ కి పండగే..!



కన్నడ భామ రుక్మిణి వసంత్ ఇప్పుడు అన్ని భాషల్లో హాట్ ఫేవరేట్ హీరోయిన్ అయ్యింది. సప్త సాగరాలు దాటి సినిమాతో ఆమె పాపులర్ అవగా తెలుగులో నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమా చేసింది. ఐతే ఆ సినిమా ఎలా వచ్చిందో అలానే వెళ్లింది. ఇక రీసెంట్ గా కాంతారా చాప్టర్ 1 తో సూపర్ హిట్ అందుకున్న అమ్మడు నెక్స్ట్ ఎన్టీఆర్ డ్రాగన్ లో ఛాన్స్ పట్టేసింది. తారక్ తో సినిమా పడితే అమ్మడికి స్టార్ స్టేటస్ వచ్చినట్టే లెక్క. ఈ క్రమంలో తెలుగులో రుక్మిణికి ఫుల్ డిమాండ్ ఏర్పడింది. రుక్మిణి కూడా తెలుగులో వస్తున్న ఆఫర్లకు సూపర్ హ్యాపీగా ఉంది. ఎన్టీఆర్ సినిమా పూర్తి కాకముందే రుక్మిణికి ఉన్న ఫాలోయింగ్ చూసి స్టార్ ఛాన్స్ లు వస్తున్నాయి. ఈ క్రమంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన నెక్స్ట్ సినిమాలో రుక్మిణితో రొమాన్స్ చేయబోతున్నాడట. పెద్ది తో మార్చి ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయ్యాడు చరణ్. ఈ సినిమా తర్వాత సుకుమార్ తో ఒక సినిమా ప్లానింగ్ ఉంది. రంగస్థలం తో ఈ కాంబో సూపర్ హిట్ సెన్సేషన్ అనిపించుకోగా మరోసారి ఇద్దరు కలిసి సినిమా చేస్తున్నారు. సుకుమార్, చరణ్ సినిమాలో హీరోయిన్ గా రుక్మిణి వసంత్ ని ఫిక్స్ చేస్తున్నట్టు తెలుస్తుంది. మొన్నటిదాకా రష్మిక వెంట పడిన టాలీవుడ్ మేకర్స్ ఇప్పుడు రుక్మిణి వసంత్ తో సినిమాకు రెడీ అనేస్తున్నారు. అమ్మడు కూడా తన లుక్స్ తో ఆకట్టుకుంటుంది. కాంతార 1 తో రుక్మిణి సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఆ సినిమా తర్వాత సౌత్ లోనే కాదు నేషనల్ వైడ్ గా ఎక్కువగా సెర్చ్ చేసే హీరోయిన్ గా సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంది రుక్మిణి. సో ఆ పాపులారిటీని క్యాష్ చేసుకోవాలనే ప్లానింగ్ తోనే మన మేకర్స్ అమ్మడికి వరుస ఛాన్స్ లు ఇస్తున్నారు. తెలుగులో ఎన్ టీ ఆర్ సినిమా వెంటనే చరణ్ సినిమా పడటంతో రుక్మిణికి నిజంగానే టాప్ రేంజ్ క్రేజ్ వచ్చేలా ఉంది. స్టార్స్ మాత్రమే కాదు రుక్మిణి తెలుగులో యువ హీరోలతో కూడా నటించేందుకు రెడీ అనేస్తుందట. సో అమ్మడి ప్లానింగ్ చూస్తుంటే టాలీవుడ్ లో టాప్ ప్లేస్ నే టార్గెట్ పెట్టినట్టు అనిపిస్తుంది. రుక్మిణి వసంత్ రాబోయే రెండు మూడేళ్లలో ఈ పేరు బాగా వినిపించేలా ఉంది. కేవలం టాలీవుడ్ లోనే కాదు అటు కోలీవుడ్, శాండల్ వుడ్ లో కూడా రుక్మిణి వరుస సినిమాలతో బిజీ బిజీగా ఉంది. పాన్ ఇండియా సినిమాలు చేస్తున్న టాలీవుడ్ లో అమ్మడికి మంచి డిమాండ్ ఏర్పడింది.

# పబ్బులో చిరు, వెంకీ ఆట పాట.. ప్రోమో అదిరింది..!



మెగాస్టార్ చిరంజీవి అనిల్ రావిపూడి కాంబినేషన్ లో వస్తున్న మన శంకర వరప్రసాద్ సినిమా గారుసంక్రాంతికి రిలీజ్ ఫిక్స్ చేశారు. పొంగల్ రేసులో మస్ జబర్దస్త్ ఎంటర్టైన్మెంట్ ఇచ్చేందుకు ఈ సినిమా రెడీ అవుతుంది. చిరంజీవి సరసన నయనతార హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుంచి రిలీజైన రెండు సాంగ్స్ ఆడియన్స్ ని ఇంప్రెస్ చేశాయి. ఇక లేటెస్ట్ గా ఎం.ఎస్.జి నుంచి థర్డ్ సాంగ్ ప్రోమో వచ్చింది. ఈ సాంగ్ అలాంటి ఇలాంటి సాంగ్ కాదు. మెగా విక్టరీ మాస్ సాంగ్ గా వస్తుంది. అదేంటి అంటే మన శంకర వరప్రసాద్ గారు సినిమాలో మన విక్టరీ వెంకటేష్ కూడా ఒక స్పెషల్ క్యామియో చేస్తున్నారు. ఈ రోల్ తో పాటు చిరంజీవితో కలిసి ఒక సాంగ్ కూడా చేశారు. మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ ఇద్దరు కలిసి చేసిన ఈ మెగా విక్టరీ సాంగ్ ప్రోమో లేటెస్ట్ గా రిలీజైంది. భీమ్స్ మాస్ బీట్ కి పబ్ బ్యాక్ డ్రాప్ లో మంచి మాస్ అండ్ పెప్పీ సాంగ్ గా ఈ పాట వస్తుందని అనిపిస్తుంది. మెగా విక్టరీ మాస్ సాంగ్ ప్రోమో లో పెద్దగా మ్యూజిక్ ఇవ్వలేదు కానీ అలా ఒకే స్క్రీన్ లో చిరంజీవి, వెంకటేష్ ను చూస్తుంటే ఫ్యాన్ ఫీస్ట్ పక్కా అనేలా ఉంది. మెగాస్టార్ చిరంజీవి సినిమాలో విక్టరీ వెంకటేష్ నటించడం ఆడియన్స్ కి థ్రిల్ అనిపిస్తుంది. సంక్రాంతికి చిరంజీవి ఎం.ఎస్.జి తో పాటు.. ఈ సంక్రాంతికి చిరుతో పాటు వెంకటేష్ చేసే హంగామా ఎలా ఉండబోతుందో చూడాలని ఆడియన్స్ చాలా ఆసక్తిగా ఉన్నారు. మెగా విక్టరీ సాంగ్ ప్రోమో అదిరిపోగా ఫుల్ సాంగ్ డిసెంబర్ 30న రిలీజ్ కాబోతుంది. కచ్చితంగా న్యూ ఇయర్ పార్టీకి సరిపోయేలా ఈ సాంగ్ ఉండేలా ప్లాన్ చేసినట్టు ఉన్నారు. మన శంకర వరప్రసాద్ గారుసినిమాలో మిగతా ఎలిమెంట్స్ అన్ని ఎలా ఉన్నా చిరంజీవి, వెంకటేష్ స్క్రీన్ షేరింగ్ అన్నది మాత్రం నెక్స్ట్ లెవెల్ అనిపిస్తుంది. తెలుగు సినిమా నాలుగు స్థంబాల్లో ఇద్దరైన చిరంజీవి, వెంకటేష్ ఇలా ఒకే స్క్రీన్ పై కనిపిస్తే ఆడియన్స్ కి అంతకుమించిన ఐ ఫీస్ట్ మరోటి ఉండదని చెప్పొచ్చు. సంక్రాంతికి చిరంజీవి ఎం.ఎస్.జి తో పాటు మరో నాలుగైదు సినిమాలు రేసులో ఉన్నా కూడా ఆడియన్స్ కి ఫస్ట్ ఛాయిస్ అనిపించేలా మెగా మూవీ రానుంది. ఈ సినిమాలో వెంకటేష్ కూడా భాగం అవ్వడం దగ్గుబాటి ఫ్యాన్స్ కి ఫెస్టివల్ కి తమ హీరోని సిల్వర్ స్క్రీన్ పై చూసే ఛాన్స్ దక్కినట్టు అవుతుంది.

# స్టన్నింగ్ లుక్ లో మృణాల్..



టాలీవుడ్, బాలీవుడ్ లో హీరోయిన్ గా అతి తక్కువ సమయంలోనే స్టార్డం సంపాదించుకున్న వారిలో హీరోయిన్ మృణాల్ ఠాకూర్ కూడా ఒకరు. అందం, అభినయంతో పాటు అదిరిపోయే ఫిట్నెస్ ని మెయింటైన్ చేస్తూ ఉంటుంది. 2013లో మొదటిసారి హిందీ సీరియల్ ద్వారా కెరీర్ ను ఆరంభించిన ఈమె.. ఆ తర్వాత 2014లో హలో నందన్ అనే మరాఠీ చిత్రం ద్వారా హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. అలా హిందీ , మరాఠీ అంటూ ఎన్నో చిత్రాలలో నటించినా కూడా పెద్దగా క్రేజ్ రాలేదు. కానీ ఎప్పుడైతే సీతారామం అనే రాఘవపూడి ప్రముఖ హీరో ఈ సినిమా తెలుగులో చిత్రంలో నటించిందో.. అప్పుడే ఊహించని క్రేజ్ లభించింది. హను దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి వారసుడు దుల్కర్ సల్మాన్ నేరుగా తెలుగులో నటించిన చిత్రం ఇది. ఇటు ఇద్దరికీ కూడా మంచి విజయాన్ని అందించింది. ఈ సినిమా తర్వాత హాయ్ నాన్న, ది ఫ్యామిలీ స్టార్ వంటి సినిమాలలో నటించింది ఈ ముద్దుగుమ్మ. అయితే ది ఫ్యామిలీ స్టార్ డిజాస్టర్ కావడంతో అవకాశాలు తలుపు తట్టలేదు. కానీ ఇప్పుడు అడవి శేష్ హీరోగా నటిస్తున్న డెకాయిట్ సినిమాలో హీరోయిన్ గా అవకాశం అందుకుంది. ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇదిలా ఉండగా మరోవైపు నిరంతరం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ పలు గ్లామర్ ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. కొన్నిసార్లు తన అందాలతో బ్లాస్ట్ చేయడమే కాకుండా మరికొన్నిసార్లు ఆశ్చర్యపరిచేలా ఫోటోలను షేర్ చేస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ లైఫ్ స్టైల్ ఇండియా కవర్ పేజ్ కోసం ఫోటోలకు ఫోజులిచ్చింది ఆ ఫోటోలను తాజాగా తన ఇంస్టాగ్రామ్ లేదు కదా పంచుకుంది. ఈ ఫోటోలలో మృణాల్ ఠాకూర్ చాలా స్టైలిష్ లుక్కులో కనిపించడమే కాకుండా తన డ్రెస్సింగ్ స్టైల్ తో కూడా అందరినీ ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఫుల్ స్లీవ్ బ్లాక్ కలర్ టీషర్ట్ ధరించిన ఈమె.. దీనికి కాంబినేషన్లో గ్రీన్ అండ్ వైట్ బ్లాక్ చెక్స్ తో డిజైన్ చేసిన షార్ట్ ధరించింది. బ్లాక్ కలర్ చైర్ వద్ద స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. అలా స్టన్నింగ్ లుక్ లో కనిపించిన ఈ ముద్దుగుమ్మ తన అందాలతో మరోసారి అభిమానులను మెస్మరైజ్ చేసింది. మృణాల్ ప్రస్తుత సినిమాల విషయానికి వస్తే.. అడవి శేషుతో డెకాయిట్ చిత్రంలో , కార్తీ నటిస్తున్న సన్నాఫ్ సర్దార్ 2 , అల్లు అర్జున్ 22వ చిత్రంలో కూడా నటిస్తోంది. వీటితోపాటు మరో రెండు , మూడు హిందీ చిత్రాలలో కూడా నటిస్తోంది మృణాల్ ఠాకూర్. ఏది ఏమైనా ఈమధ్య భాషతో సంబంధం లేకుండా వరుస సినిమాలలో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటూనే ఇంకొక వైపు సోషల్ మీడియాలో గ్లామర్ ఫోటోలతో ఫాలోవర్స్ ను పెంచుకుంటుంది ఈ ముద్దుగుమ్మ.

# 17 ఏళ్ల కెరీర్ లో తొలిసారి ఆర్డర్ మిస్సైంది!



చిత్ర పరిశ్రమలో నిత్యామీనన్ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా ప్రస్థానం మొదలు పెట్టి హీరోయిన్ గా రాణిస్తోంది. 1998 లో రిలీజ్ అయిన హనుమాన్ సినిమాతో బాల నటిగా పరిచయమైంది. అటుపై ఏడేళ్ల అనంతరం 2006 లో రిలీజ్ అయిన 7 ఓ క్లాక్ లో సపోర్టింగ్ రోల్ తో అలరించింది. హీరోయిన్ గా మాలీవుడ్ లో ఆకాశ గోపురంతో 2008 లో ఎంట్రీ ఇచ్చింది. అప్పటి నుంచి నిత్యామీనన్ కెరీర్ లో వెనక్కి తిరిగి చూడలేదు. మంచి పెర్ఫార్మర్ కావడంతో పాత్రల విషయంలో సెలక్టివ్ గా ఉండటం వంటి అంశాలు నిత్యామీనన్ కు మంచి ఇమేజ్ తెచ్చి పెట్టాయి. మలయాళంతో పాటు, తమిళ, కన్నడ భాషల్లోనూ చాలా చిత్రాల్లో నటించింది. అలామొదలైంది సినిమాతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. నాటి నుంచి తెలుగులోనూ ఎంతో బిజీగా కొనసాగుతుంది. మొత్తంగా నిత్యామీనన్ 17 ఏళ్ల జర్నీ పరిశీలిస్తే ఏడాదికో సినిమాతో ప్రేక్షకుల మధ్యలో ఉంది. 2008 నుంచి ఎక్కడా ఆర్డర్ మిస్ అవ్వకుండా సినిమాలతో అలరించింది. 2025 లోనూ మూడు రిలీజ్ లతో ప్రేక్షకుల్లోనే ఉంది. కాధలిక్క నెరమల్లై, తలైవవాన్ తలైవీ, ఇడ్లీ కడై చిత్రాలతో మెప్పించింది. అయితే 2024లో మాత్రం అమ్మడు ఆర్డర్ మిస్ అయిందన్నది క్లియర్. ఆ ఏడాది మాత్రం నిత్యామీనన్ ఒక్క సినిమా కూడా రిలీజ్ చేయలేకపోయింది. 2023 లో కోల్లాంబీ నిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఆ తర్వాత మాత్రం ఎలాంటి కమిట్ మెంట్లు లేకుండా ఖాళీగా ఉంది. 2024లో కమిట్ అయిన చిత్రాలనే 2025లో రిలీజ్ అయ్యాయి. ఆ మూడు చిత్రాలు కూడా కోలీవుడ్ లో చేసినవే. మాలీవుడ్, టాలీవుడ్ లో ఎలాంటి సినిమాలు చేయలేదు. ఇంకా చెప్పాలంటే? మూడేళ్లగా నిత్యా మీనన్ టాలీవుడ్ కి దూరంగానే ఉంది. 2022 లో పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన %-%భీమ్లా నాయక్%-% లో నటించింది. ఆ సినిమా మంచి విజయం సాధించింది. కానీ నిత్యామీనన్ మాత్రం కొత్త అవకాశాలు అందుకోలేకపోయింది. మరి కొత్త ఏడాదిలో కొత్త అవకాశాల అప్ డేట్ ఏదైనా ఇస్తుందా? అన్నది చూడాలి. అయితే నిత్యామీనన్ నటిగా ప్రస్థానం మొదలైన నాటి నుంచి గ్లామర్ పాత్రలకు దూరంగానే ఉంది. నటిగా కొన్ని పరిమితులకు లోబడే పని చేసింది. ఇలా ఇండస్ట్రీలో అవకాశాలు రావడం కష్టమని తెలిసినా? గీత మాత్రం ఎన్నడు దాటలేదు. 17 ఏళ్ల ప్రయాణాన్ని అలాగే కొనసాగించింది. టెలివిజన్ షోస్, మ్యూజిక్ షోస్ హోస్టింగ్ లోనూ తనదైన ముద్ర వేసింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu
RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com